ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
నల్లగొండ
5
శనివారం 1 మార్చి 2025

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 60

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.110	170	190
సూర్యాపేట	రూ.125	170	200
నల్లగొండ	రూ.125	195	210

ఉష్ణోగ్రత గరిష్ఠం 33.0 కనిష్ఠం 20.0


ఆలయం లోపల విద్యుత్ దీపాల అలంకరణ



నమో నారసింహ

- నేటినుంచి లక్ష్మీనారసింహుడి బ్రహ్మోత్సవాలు
- 8న లక్ష్మీనరసింహుల కల్యాణం.. 9న దివ్య విమాన రథోత్సవం
- శాస్త్రోక్తంగా తిరుకల్యాణోత్సవాలు

శ్రీకర.. శుభకర.. ప్రణవ స్వరూప లక్ష్మీనరసింహా.. అంటూ నేటినుంచి యాదగిరీశుడి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. విశ్వశాంతి, లోక కల్యాణం కోసం బ్రహ్మాది దేవతలు ఆహుతులుగా పాంచరాత్రగమ శాస్త్రరీతిలో నేటినుంచి 11వ తేదీ వరకు వైభవంగా వార్షికోత్సవాలు నిర్వహించనున్నారు. యాదగిరి లక్ష్మీనృసింహుడి క్షేత్రం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. రంగురంగుల విద్యుద్దీప కాంతులతో ఆలయం దేదీప్యమానంగా వెలుగులీనుతోంది. నృసింహుడి ప్రధాన ఆలయంలోపలి భాగంలో వివిధ పూలమాలలతో ముస్తాబు చేస్తున్నారు.

- (ఆంధ్రజ్యోతి-యాదాద్రి)

•7లో..



ఉపాధ్యాయుల తీర్పుపై ఉత్కంఠ



పోటాపోటీగా సాగిన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక ఫలితంపై సర్వత్రా ఉత్కంఠ కొనసాగుతోంది. భారీగా పోలింగ్ నమోదవడం, ప్రధాన అభ్యర్థుల నడుమ హోరాహోరీగా పోరు సాగడంతో ఉపాధ్యాయులు ఎవరికి పట్టంకట్టారనే అంశం ఆసక్తికరంగా మారింది. బహుముఖ పోటీ సాగిందనే ప్రచారంతో మొదటి ప్రాధాన్య ఓట్లలో కోటా ఓటు ఎవరికీ దక్కకపోవచ్చని, ద్వితీయ ప్రాధాన్య ఓట్లే విజేతను నిర్ణయిస్తాయని ఉపాధ్యాయవర్గాల్లో చర్చ నడుస్తోంది.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి నల్లగొండ)

- ద్వితీయ ప్రాధాన్య ఓట్లే కీలకం
- పంపిణీ డబ్బుపై ఆరా తీయిస్తోన్న అభ్యర్థులు
- అభ్యర్థుల్లో సడలని విశ్వాసం
- ఈనెల 3న కౌంటింగ్‌కు సన్నాహాలు

ఉపాధ్యాయవర్గాల అంచనాలతో పాటు, ఎగ్జిట్‌పోల్స్ పేరుతో సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతున్న అంచనాలతో అభ్యర్థులు,వారి కోసం పనిచేసిన సంఘాల నాయకులు ఓట్లలెక్కల్లో మునిగారు.మరోవైపున ఈనెల3వ తేదీన కౌంటింగ్ కోసం నల్లగొండలోని స్టేట్‌వేర్‌హౌస్ గోదాములవద్ద అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ద్వితీయ ప్రాధాన్య ఓట్లే కీలకం

హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికలో ద్వితీయ ప్రాధాన్య ఓట్లే విజేతని నిర్ణయిస్తాయని ఉపాధ్యాయవర్గాల అంచనా. సిట్టింగ్ ఎమ్మెల్సీ యూటీఎఫ్‌టీఎస్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి, పీఆర్‌టీయూ అభ్యర్థి పింగళి శ్రీపాల్‌రెడ్డి, బీసీ, బహుజనవాదంతో పోటీచేసిన మాజీ ఎమ్మెల్సీ పూలరవీందర్, టీపీఆర్‌టీయూ మద్దతుతో పోటీలో ఉన్న పీసీసీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థి పులి...


- మిగతా 7వ పేజీలో...

శ్రీరాంసాగర్ రెండో దశ ఆయకట్టుకు గోదావరి జలాలు అరకొరగా విడుదల కావడంతో యాసంగిలో సాగు చేసిన పొలాలు ఎండిపోతున్నాయి. ప్రాజెక్టుల్లో నీరు సమృద్ధిగా ఉందని భావించి పంటలు సాగు చేసిన రైతులకు నిరాశే మిగిలింది. వేల రూపాయాలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తే సాగునీరు రాక పంటలు ఎండిపోయి రైతులు బోరుమంటున్నారు. కొంతమంది రైతులు చేసేది లేక ఎండిన చేలల్లో పశువులను మేపుతున్నారు.

- (ఆంధ్రజ్యోతి, సూర్యాపేట (కలెక్టరేట్)


పెన్‌పహాడ్ మండలం చినగారకుంటతండాలో ఎండిన పొలంలో రైతులతో కలిసి ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

గోదారమ్మ చివరికి చేరదాయె!



- ఎస్సారెస్పీ ఆయకట్టు కింద ఎండుతున్న పొలాలు
- సరిపడా నీటిని విడుదల చేయని ప్రభుత్వం
- పెట్టుబడి పెట్టి బోరుమంటున్న రైతులు

ఎస్సారెస్పీ రెండో దశ ఆయకట్టు కింద సూర్యాపేట జిల్లాలో 2.20లక్షల ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయి. ఆయకట్టు కింద ఉన్న భూములకు నీరందించేందుకు 69,70,71 డీబీఎం(డిస్ట్రిబ్యూటరీ మేజర్లు)లను ఏర్పాటు చేశారు. అందులో డీబీఎం-69 కింద తిరుమలగిరి, తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్ మండలాల పరిధిలో 27 కిలోమీటర్ల మేర కాల్వ విస్తరించి ఉంది. ఈ డీబీఎం కింద సుమారు 60వేలకు పైగా ఎకరాల ఆయకట్టు ఉంది. డీబీఎం-70 నాగారం, తిరుమలగిరి మండలాల పరిధిలో 9కిలోమీటర్ల మేరకాల్వ, సుమారు 7వేలఎకరాల ఆయకట్టు ఉంది. డీబీఎం-71 పరిధిలో తిరుమలగిరి, అర్వపల్లి, నాగారం, సూర్యాపేట, పెన్‌పహాడ్, ఆత్మకూర్(ఎస్), మునగాల, నడిగూడెం, మోతె మండలాల్లో సుమారు 70 కిలోమీటర్ల మేర కాల్వ విస్తరించి ఉంది. ఈ డీబీఎం కింద అత్యధికంగా 1.50లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది.

ఆయకట్టుకు సరిపడా అందని నీరు

శ్రీరాంసాగర్ రెండో దశ ఆయకట్టు కింద ఉన్న భూములకు సరిపడా నీటిని విడుదల చేయడం లేదు. వారబందీ విధానంలో నీటిని విడుదల చేస్తున్నా అవి చివరి ఆయకట్టు వరకు చేరడం లేదు.విడుదలవుతున్న నీరు కేవలం ప్రధాన కాల్వల్లో మాత్రమే ప్రవహిస్తోంది. ఉపకాల్వల్లో నీరు ప్రవహించే పరిస్థితి లేదు. డీబీఎం-69 కింద 28 ఉపకాల్వలు, డీబీఎం-70 కింద 11 ఉప కాల్వలు, డీబీఎం-71 కింద 75 ఉప కాల్వలు ఉన్నాయి. ప్రస్తుతం వస్తున్న గోదావరి జలాలు ఎక్కడా ఉప కాల్వల్లోకి వెళ్లడం లేదు.దీన్ని దృష్టిలో పెట్టుకుని చాలా మంది రైతులు సాగు చేయలేదు. అయితే కేవలం ఆయకట్టు కింద 60వేల ఎకరాల్లోనే పంటలు సాగయ్యాయి.గతంలో రోజుకు 1800 నుంచి 2వేల క్యూసెక్కుల వరకు నీటిని విడుదల చేసేవారు. దీంతో మూడు, నాలుగు రోజుల్లోనే చివరి ఆయకట్టు వరకు నీరు చేరేది. ఆ ప్రాం త చెరువులు, కుంటల్లోకి నీరు చేరి జల కళను సంతరించుకునేవి. ఇప్పుడు చెరువులు, కుంటలు నీళ్ల లేక ఎండి దర్శనమిస్తున్నాయి. ప్రస్తుతం అధికారులు 1400 క్యూసెక్కులకు మించి నీటిని విడుద ల చేయడం లేదు. దీంతో ఏ డీబీఎంలోనూ చివరి ఆయకట్టుకు సాగునీరు వెళ్లడం లేదు. గోదావరి జలాలు విడుదల చేసి రెండు నెలలు అవుతున్నా నేటికి డీబీఎం-71 పరిధిలోని పెన్‌పహాడ్, మో తె, నడిగూడెం, మునగాల మండలాల చివరి భూములకు నీరు చేరలేదు. అంతేగాక డీబీఎం-71కు పైన ఉన్న సూర్యాపేట, ఆత్మకూర్(ఎస్), అర్వపల్లి మండలాల పరిధిలో కూడా పొలాలు ఎండిపోతున్నాయి.

మరమ్మతులకు నోచని ఉపకాల్వలు

శ్రీరాంసాగర్ రెండోదశ ఉపకాల్వలు 20 ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోవడంలేదు. ఉపకాల్వలు పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్నాయి. కాల్వలు పటిష్ఠతను కోల్పోయి అధ్వాన్నంగా మారాయి. తొమ్మిదేళ్ల క్రితం పునర్జీవం పథకం కింద రూ.300కోట్లతో అప్పటి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. అయితే పునరుద్ధరణ పనులు నీటిమీది రాతల్లాగే మిగిలాయి. నేటికీ నిధులు మంజూరు కాలేదు. అర్వపల్లి మండలంలో ఉపకాల్వలు ఎల్-8, ఎల్-16 వరకు ఉపకాల్వలు కంపచెట్లు, మట్టితో పూడిపోయాయి.

ఆయకట్టుపై పట్టింపేదీ?

శ్రీరాంసాగర్ ఆయకట్టుపై ప్రభుత్వానికి...

- మిగతా 7వ పేజీలో...

ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి


వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పాల్గొన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు. పరీక్షల నిర్వహణకు తీసుకున్న చర్యలేంటో కలెక్టర్, ఎస్పీని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తులను సమీక్షించి సాధ్యమైనంతవరకు దరఖాస్తులను పరిష్కరించాలని,మార్చి 31 లోగా క్రమబద్ధీకరించుకున్న వారికి 25శాతం రిబేట్ ఇస్తున్న విషయంపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్ పరీక్షలు నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు. మార్చి 5 నుంచి 25వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్ పరీక్షలకు జిల్లా లో 28,722 మంది హాజరుకానున్నారని, అందుకు జిల్లా వ్యాప్తంగా 57 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షల నిర్వహణపై ఈనెల 24న సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించినట్లు వివరించారు. ఎస్పీ శరత్‌చంద్ర పవార్ మాట్లాడుతూ ప్రశ్నపత్రాల భద్రతకు గార్డులను ఏర్పాటు చేశామని, అన్ని పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి నాయక్ పాల్గొన్నారు.

తాగునీరు, విద్యుత్ సమస్య తలెత్తకుండా చూడాలి

వేసవిలో జిల్లాలో తాగునీరు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శుక్రవారం రాత్రి అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు. సవస్యాత్మక గ్రామాలను, మున్సిపాటీలోని వార్డులను గుర్తించి నివేదికలు అందించాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. మార్చి 30 వరకు నిర్దేశించిన ఆయకట్టుకు సాగు నీటిని ఇచ్చేలా ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అక్కెనపల్లి పీహెచ్‌సీని తనిఖీ చేసిన కలెక్టర్

(ఆంధ్రజ్యోతి, నార్కట్‌పల్లి): మండలంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం పర్యటించి పీహెచ్‌సీ, బాలిక గురుకులాన్ని తనిఖీలు చేశారు. తొలుత అక్కెనపపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి మెడికల్ ఆఫీసర్ వరూధిని ముందస్తు సమాచారం లేకుండా విధులకు గైర్హాజరవడంపై షోకాజ్ నోటీస్ జారీ చేశారు. పీహెచ్‌సీలో అందుతున్న సేవలపై ఆరా తీసి మెరుగైన సేవలందించాలని సూచించారు. ఔషధాల నిల్వ రిజిష్టర్‌ను తనిఖీ చేశారు. సమస్యాత్మక కేసులు వస్తే నల్లగొండ జనరల్ ఆసుపత్రికి పంపించాలని సూచించారు.

అనంతరం చిన్ననారాయణపురంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల (కట్టంగూర్)ను తనిఖీ చేశారు. వంటగది, స్టోర్ రూంలను పరిశీలించారు. వంటగది అపరిశుభ్రంగా ఉండటంపై వైస్ ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ఇదే పరిస్థితి కనబడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి తరగతు ల వారీగా విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు చాక్లెట్లు అందజేసి ఉత్సాహపరిచారు. రెసిడెన్షియల్ కళాశాలకు నూతన భవనాన్ని మం జూరు చేయాలని కలెక్టర్ దృష్టికి గురుకుల కళాశాల సిబ్బంది తీసుకురాగా, పరిశీలిస్తామని చెప్పారు. కలెక్టర్ వెంట నార్కట్‌పల్లి తహసీల్దార్ ఎల్.వెంకటేశ్వర్‌రావు ఉన్నారు.

శాస్త్రీయబద్ధంగా ఇంటింటి సర్వే

రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు సురేందర్


సమావేశంలో మాట్లాడుతున్న సురేందర్

మిర్యాలగూడ టౌన్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఇంటింటి సర్వే శాస్త్రీయబద్ధంగా జరిగిందని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు తిరుమలగిరి సురేందర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ అంశాలను సేకరిస్తూ సాగిన సర్వేకు ప్రజలందరూ సహకరించారన్నారు. తొలి విడతలో 56 రోజులు పాటు సర్వే నిర్వహించామన్నారు. ప్రజల కోరిక మేరకు ప్రభుత్వం మలి విడత మరో వారం రోజుల పాటు నిర్వహించిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయడంతో పాటు సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ఈ సర్వే దోహదపడుతుందన్నారు. మునిసిపల్, రెవెన్యూతో పాటు అన్ని శాఖలకు ఉపయోగడేలా ప్రశ్నావళితో సర్వే నిర్వహించడం గొప్ప విషయమన్నారు. సర్వేతో ప్రభుత్వ ప్రతిష్ఠ మరింత పెరిగిందన్నారు. సమష్టి కృషితో సర్వే విజయవంతమైందన్నారు. సమావేశంలో మునిసిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, తహసీల్దార్ హరిబాబు, ఎంపీడీవో శేషగిరిశర్మ, బీసీ కమిషన్ అధికారి ఆజాఅలీనిజాం, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ఎస్పీ శరత్‌చంద్ర పవార్



నల్లగొండ, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): క్రెడిట్ కార్డు పరిమితిని పెంచుతామంటూ కాల్ చేసే సైబర్ మోసగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. క్రెడిట్ కార్డు పరిమితిని పెంచేందుకు ఫోన్ కాల్, ఎస్ఎంఎస్ వస్తుంటాయని, ఆఫర్ చెబుతూ బ్యాంక్ ఉద్యోగిగా నటిస్తూ మాట్లాడి సీవీవీ, ఓటీపీ, ఇతర వివరాలు తెలుసుకుంటారన్నారు. క్రెడిట్‌కార్డుకు సంబంధించిన సున్నితమైన డాటాను తీసుకొని కార్డులో ఉన్న లిమిట్‌ను ఖాళీ చేస్తారన్నారు. అటువంటి కాల్స్ వస్తే నమ్మవద్దని, ముఖ్యంగా కార్డు, సీవీవీ నంబర్, ఓటీపీ నెంబర్ ఎవ్వరికీ చెప్పవద్దన్నారు. ఇలాంటి సంఘటనలు జరిగిన వెంటనే www.cbercrime.gov.in పోర్టల్‌లో గానీ 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు గానీ కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు.

చెర్వుగట్టుపై ఘనంగా లక్ష పుష్పార్చన

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంపై శుక్రవారం లక్ష పుష్పార్చన మహోత్సవం ఘనంగా సాగింది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రద్దీ దృష్ట్యా వాహనాలను ఘాట్‌రోడ్‌పైకి అనుమతించలేదు. గర్భాలయం నుంచి మంగళవాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ శివపార్వతుల ఉత్సవ మూర్తులను మహామండపానికి చేర్చారు. ఆలయ ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, సహార్చకులు సతీశ్ శర్మ, సురేశ్‌శర్మ, శ్రీకాంత్‌శర్మ పూజాధికాలు నిర్వహించి ఉత్సవ మూర్తుల ను పుష్పాలతో అభిషేకించారు. స్వామి పాదాల చెంత పూజలు అం దుకున్న పుష్పాలను తీసుకునేందుకు భక్తులు పోటీపడ్డారు. స్వామి వారి పుష్కరిణిలో స్నానమాచరించి భక్తులు పార్వతీ జడల రామలింగేశ్వరునితో పాటు గుట్టపైన ఉన్న ఉపాలయాలు, గుట్ట కింద ఉన్న పార్వతీ అమ్మ వారిని దర్శించుకున్నారు. వేడుకల్లో దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.


మహామండపంలో ఉత్సవమూర్తులకు పుష్పార్చన చేస్తున్న అర్చక స్వాములు

బాలలకు హక్కులపై అవగాహన కల్పించాలి

రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు పొనుగోటి అంజన్‌రావు

మర్రిగూడ, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): బాలలకు వారి హక్కులపై అవగాహన కల్పించాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు పొనుగోటి అంజన్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని దామెరభీమనపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పదో తరగతి పరీక్షలు ప్రారంభకానున్నందున విద్యార్థులు ఇష్టంతో చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలలో చిన్నారులు ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిట్స్‌ను ఆయన తిలకించి అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమశాఖ పీడీ కృష్ణవేణి, సక్కుబాయి, ఎంఈవో బిట్టు శ్రీను, ప్రధానోపాధ్యాయుడు లచ్చిరాం, యశోద, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

కష్టించి, కలలు నెరవేర్చింది

● ఒంటరిగా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగిన ఓ తల్లి
● నలుగురు కుమారులను విద్యావంతులుగా తీర్చిదిద్ది..
● సర్కారు కొలువులు సాధించేలా కృషి
● ఆమె స్ఫూర్తి అంటున్న కుమారులు



లక్ష్మమ్మ(ఫొటో)

ఓ వైపు భర్త మృతి, నలుగురు కుమారులు, ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం. అయినా ఆ తల్లి ఆత్మస్థైర్యాన్ని విడిచిపెట్టలేదు. పిల్లలు ప్రభుత్వ ఉద్యోగులు కావాలన్న భర్త ఆశయం కోసం ఇంటి కొద్దోగొప్పో తిండి గింజలను అందిస్తున్న కొద్దిపాటి భూమిని కూడా కుమారుల చదువు కోసం వదులుకుంది. కష్టార్జితంతో కుమారులను ఉన్నత విద్యావంతులను చేసింది. తల్లి కష్టాన్ని కళ్లారా చూసిన కుమారులు శ్రమించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు.

(ఆంధ్రజ్యోతి-త్రిపురారం)

నల్లగొండ జిల్లా త్రిపురారం మండలం బెజ్జికల్ గ్రామానికి చెందిన నూనె చెన్నకృష్ణయ్య, భార్య లక్ష్మమ్మ దంపతులకు నలుగురు కుమారులు. గ్రామంలో చెన్నకృష్ణయ్య మస్కూరిగా పనిచేసేవాడు. చాలీచాలని జీతం, తిండి గింజలకు సరిపోని పొలంతో కుటుంబాన్ని కష్టంగా నడిపించేవాడు. తను పడ్డ కష్టాలు పిల్లలు పడకుండా బాగా చదివించాలనుకున్నాడు. 1998లో రహదారి ప్రమాదంతో చెన్నకృష్ణయ్య మృతి చెందాడు. ఆయన కలలు నెరవేరకుండానే అశువులు బాయడం, ఆ కుటుంబానికి పెనుశాపంగా మారింది. ఇంటి భారమంతా లక్ష్మమ్మ పడింది.

కుమారులకు అన్నీ తానై...

చెన్నకృష్ణయ్య మృతితో భార్య లక్ష్మమ్మకు మస్కూరి ఉద్యోగం ఇచ్చారు. అప్పటికే పెద్దకుమారుడు ప్రసాద్ డిగ్రీ మొదటి సంవత్సరం, రెండవ కుమారుడు సుదర్శన్ ఇంటర్ మొదటి సంవత్సరం, మూడవ కుమారుడు వెంకటరావు, నాలుగవ కుమారుడు నిరంజన్ ఆరు, తొమ్మిది తరగతి చదువుతుండగా, అందరూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యనభ్యసిస్తున్నారు. ఓ వైపు భర్త చనిపోవడంతో లక్ష్మమ్మ కుంగిపోకుండా భర్త ఆశయాలు ఆమెకు ఊపిరిపోశాయి. ఎంతకష్టం ఎదురైనా కుమారులను చదివించాలే సంకల్పంతో ముందుకుసాగింది. అనుక్షణం వారిని ప్రోత్సహిస్తూ తమకున్న కొద్దిపాటి పొలాన్ని విక్రయించి వారిని ఉన్నతవిద్యావంతులుగా తీర్చిదిద్దింది.

అందరికి కొలువులు..

ఉస్మానియా యూనివర్సిటీలో నలుగురు కుమారులు పోస్టుగ్రాడ్యుయేషన్, వృత్తి విద్యాకోర్సులు పూర్తి చేశారు. ప్రసాద్, సుదర్శన్ 2008లో డీఎస్సీ పరీక్ష రాసి ఉద్యోగం సాధించారు. ప్రస్తుతం కనగల్ మండలం పగిడిమర్రి ప్రభుత్వ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా, సుదర్శన్ నిడమనూరు మండలం ఇండ్లకోటయ్య గూడెం పాఠశాలలో సెంకడరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. 2019లో జరిగిన పంచాయతీ కార్యదర్శుల ఎంపికలో వెంకటరావు నిడమనూరు మండలం ముకుందాపురంలో, నిరంజన్ చందంపేట మండలం మునావత్‌తండాలో కార్యదర్శులుగా పనిచేస్తున్నారు.



ప్రసాద్, సుదర్శన్



వెంకటరావు నిరంజన్

సంకల్ప బలమే నిలబెట్టింది..

భర్త చనిపోవడంతో మా కుటుంబం చాలా ఇబ్బందులు పాలైంది. అప్పటికే ఇళ్ల తప్ప బయట ప్రపంచం తెలియదు. ఉన్న పొలంలో వ్యవసాయం చేసుకుంటు, ఉద్యోగ బాధ్యతలతో పొట్టకూటి కోసం చాలా శ్రమపడాల్సి వచ్చింది.. సంకల్ప బలంతో అడుగులు వేశా. ఎన్ని విమర్శలు ఎదురైనా తలొగ్గలేదు. ఆయన ఆశయాలను సాధించేందుకు పిల్లలు చాలా కష్టపడ్డారు. ఆయన కలలు నెరవేర్చారు. చాలా సంతోషంగా ఉంది.

నూనె లక్ష్మమ్మ

అమ్మ ప్రోత్సాహంతోనే..

చిన్నప్పటి నుంచి అమ్మానాన్న కష్టాలు చూస్తూ పెరిగాం. క్రమశిక్షణతో జీవితం సాగించాం. అంతగా ఆర్థిక స్థోమత లేకపోయినా విద్యానైపుణ్యంతో ఉన్నత విద్యనభ్యసించాం. సర్కారు కొలువులు సాధించాం. అందరికీ ఆదర్శంగా నిలిచాం.

లక్ష్మమ్మ కుమారులు ప్రసాద్, సుదర్శన్, వెంకటరావు, నిరంజన్

అందమైన రాత..అద్భుత ప్రతిభ


● హస్తలేఖనంలో సత్తా చాటుతున్న సమన్వి
● ముత్యాలను తలపిస్తున్న అక్షరాలు



అందమైన చేతి రాత ఒక కళ.. స్వీయ సాధనతో మంత్రముగ్ధులను చేసే ముత్యాల్లాంటి అక్షరాలను రాస్తూ ఔరా అనిపించుకుంటోంది నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన చావడ సమన్వి. ప్రభుత్వ ఉపాధ్యాయుడు, ఉత్తమ అవార్డు గ్రహీత చావడ మధుకుమార్ కుమార్తైన సమన్వి పట్టణంలోని కాకతీయ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి అభ్యసిస్తోంది. కృషి, పట్టుదల ఉంటే సాధించలేనదేమీ లేదంటూ అందమైన అక్షరాలను అచ్చుపోస్తున్న సమన్వి అందరి అభిమానాలు పొందుతోంది.

(ఆంధ్రజ్యోతి - మిర్యాలగూడ టౌన్)

ఉన్నత విద్యనభ్యసించిన బాబాయ్ రాజేష్ రాసిన లుసిడి రాతను చూసి ఆసక్తి పెంచుకున్న సమన్వి నిత్య సాధన చేసి రాతపై పట్టు సాధించింది. సామాజిక మాధ్యమాల ద్వారా అందమైన రాతల గురించి తెలుసుకున్న సమన్వి లుసిడి, కర్సివ్ తదితర హ్యాండ్ రైటింగ్‌లను సాధన చేసి పట్టు సాధించింది. చదువుతో రాణిస్తూనే హ్యాండ్ రైటింగ్‌లో ప్రావీణ్యం పొందిన సమన్వికి రన్నింగ్, బ్యాడ్మింటన్ తదితర క్రీడల్లో పాల్గొంటూ తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తోంది.



ఆశ్చర్యపోవాల్సిందే...

సమన్వి చేతి నుంచి జాలువారిన అక్షరాలను చూస్తే ఆశ్చర్యపోవాల్సిందే. కంప్యూటర్ ప్రింట్ తీసినట్లుగా, అచ్చు పోసిన మాదిరిగా అక్షరాలను రాయడం ఆమె సొంతం. చేతిరాతలో కొత్త మెళకువలు నేర్చుకుంటూ అందంగా రాస్తున్న సమన్విని పాఠశాల ఉపాధ్యాయులతో పాటు చేతి రాత నిపుణులు అభినందిస్తున్నారు.

సాధనతోనే రాయగలుగుతున్నా

సాధన చేసి చేసి లుసిడి, కర్సివ్, కాకోగ్రఫీ లిపి రాయగలుగుతున్నా.. గుండ్రంగా, అందంగా రాయాలన్న తపనతోనే సాధన చేశా. హ్యాండ్‌రైటింగ్ మెరుగుపరుచుకునేందుకు రోజులో గంట సమయం కేటాయిస్తున్నా. వేసవి సెలవుల్లో మరింత ప్రాక్టీస్ చేస్తా. గూగుల్ సహకారంతో అన్నిరకాల స్క్రిప్ట్‌లపై అవగాహన పెంచుకుంటున్న.

సీహెచ్.సమన్వి

పేకటరాయుళ్ల అరెస్ట్

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం అనంతారం గ్రామశివారులోని ఆవుల చెరువు వద్ద పేకాటాడుతున్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ గోపీకృష్ణ శుక్రవారం తెలిపారు. అనంతారం, సింగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన బోడ లింగయ్య, కారింగుల రాజు, గర్నె బిక్షం, మామిడి ఉదయ్, కుంచం బాలకృష్ణలను అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి నుంచి రూ.5వేల నగదు, ఐదు బైకులు, 5 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని సీజ్ చేశామన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఇంకుతున్న జలం.. ఎండుతున్న పొలం

● ఆందోళనలో అన్నదాతలు

ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఆదిలోనే చేతికందకుండా పోతోంది. వేసవికి ముందే ఎండలు మండిపోతున్నాయి. వేసవి తీవ్రత పెరగకముందే భూగర్భజలం అడుగంటి వరి పంటలు ఎండిపోతున్నాయి. ఈ పరిస్థితులు అన్నదాతను ఆందోళనకు గురిచేస్తున్నాయి. మునుగోడు నియోజకవర్గంలో వర్షాధారంగా సాగు చేసిన పంటలు నీరందక ఎండిపోతుండటంతో కొన్నిచోట్ల పశువులకు మేతగా వదిలేస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి-చౌటుప్పల్)



ఎండిపోయిన వరిచేలో పశువులు మేపుతున్న రైతు

మునుగోడు నియోజకవర్గంలో వర్షాభావ పరిస్థితులతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సకాలంలో వర్షాలు పడక చెరువులు, కుంటలు నిండక ఈ ప్రాంతంలో వర్షాభావ పరిస్థితులు అలముకున్నాయి. సంస్థాన్‌నారాయణపురం మండలంలో 4,800 ఎకరాలు, మర్రిగూడెం మండలంలో 4,624 ఎకరాలు, మునుగోడు మండలంలో 6,471 ఎకరాలు, గట్టుప్పల్ మండలంలో 500 ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. సాగు ప్రారంభంలో బోర్లన్నీ నిండుగానే పోసినప్పటికీ సుమారు నెల రోజుల నుంచి కొన్ని బోర్లు పూర్తిగా వట్టిపోగా, మరికొన్ని బోర్లు చాలీచాలని నీటిని అందిస్తున్నాయి. నీటి కొరతతో మునుగోడు మండలంలోని ఊకొండి, సింగారం, రత్తుపల్లి, పులిపలుపుల, కాల్వలపల్లి తదితర గ్రామాల్లో వరి పంటలు ఎండిపోతున్నాయి. ఇప్పటికే ఈ గ్రామాల పరిధిలో 70 ఎకరాల్లో ఎండిపోయినట్లు అధికారికంగా చెబుతున్నా అనధికారికంగా ఈ సంఖ్య ఎక్కువగానే ఉందని రైతులు పేర్కొంటున్నారు. సంస్థాన్‌నారాయణపురం మండలంలో సర్వేల్, నారాయణపురం, గాంధీనగర్‌తండా, దుబ్బళ్ల తదితర గ్రామాల్లో ఇప్పటికే 50 ఎకరాలకు పైగా పంటలు ఎండినట్లు చెబుతున్నా క్షేత్రస్థాయిలో పంటనష్టం అంచనా ఎక్కువగానే ఉందని తెలుస్తోంది. మరికొన్ని ఎకరాల్లో పంటలు నీరు లేక తడారిపోతున్నాయి. గత రెండేళ్లలో ఆయా ప్రాంతాల్లో సాధారణ వర్షపాతం కన్నా తక్కువ వర్షపాతం నమోదవడంతోనే ఇలాంటి దుర్భిక్ష పరిస్థితులు నెలకొంటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాటుదశలో అధికంగా నీళ్ల పోసిన బోర్లు గత నెల రోజులుగా చుక్క నీరు పోయడం లేదని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి సాగుచేసిన పంటలు కళ్ల ముందే ఎండిపోతుంటే రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. మరికొందరు రైతులు తప్పని పరిస్థితుల్లో ఎండిపోయిన పంట చేలలో పశువులను మేపుతున్నారు. నీరు లేక పంటలు ఎండిపోయిన తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

రెండు ఎకరాల్లో పంట ఎండింది



నాకు రెండు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. దానిలో వరి సాగు చేశా. నాటు దశలో బోర్లన్నీ నిండుగానే పోశాయి. నెల రోజుల నుంచి చుక్క నీరు కూడా రావడం లేదు. రూ.50వేల వరకు పంటకు పెట్టుబడి పెట్టా. పంట ఎండిపోవడంతో పశువులను మేపాల్సిన పరిస్థితి వచ్చింది. దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నా. మాలాంటి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి.

అంతటి గాలయ్య, ఎంస్థాన్ నారాయణపురం

వారబంధీతో ఇక్కట్లు

(ఆంధ్రజ్యోతి-తిప్పర్తి)

నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలంలో డీ-37, 39, 40 కాల్వలు ఉన్నాయి. ఈ కాల్వలకు పానగల్లు ఉదయసముద్రం రిజర్వాయర్ నుంచి సాగు నీరందుతుంది. పజ్జూరు, రామలింగాలగూడెం, తిప్పర్తి, మామిడాల, సర్వారం, జంగారెడ్డిగూడెం, గడ్డికొండారం, రాజుపేట గ్రామాల చెరువులతో పాటు పలు గ్రామాల్లోని పంట చేలకు సాగునీరు కాల్వల ద్వారా అందుతుంది. అయితే వారబంధీ విధానంలో నీటిని విడుదల చేస్తుండటంతో కాల్వ చివరకు నీరందక మామిడాల, సర్వారం గ్రామాల్లో పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 70 ఎకరాలకుపైనే వరి పంట ఎండిపోయినట్లు ప్రాథమిక అంచనా. అదేవిధంగా బోర్లను నమ్ముకొని వరి సాగు చేసిన రైతుల్లో ప్రస్తుతం రైళ్ల పరుగెడుతున్నాయి. గత 10 రోజులుగా ఎండల తీవ్రత పెరగడంతో భూగర్భజలం అందడంలేదు. కొన్నిచోట్ల బోర్లు రోజంతా నడిచినా ఎకరం పొలం కూడా తడవని పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు.

కాలువల ధ్వంసంతో...

మండలంలోని డీ-37, 39, 40, కాల్వలు చాలా చోట్ల ధ్వంసమయ్యాయి. కాల్వలోని వేసిన ర్యాప్‌లను ఇష్టానుసారంగా రైతులు ఎక్స్‌కవేటర్లతో ధ్వంసం చేశారు. దీంతో తవ్విన ప్రాంతానికే నీరు ఆగకుండాపోతోంది. సాగునీటి కాల్వలపై అధికారుల పర్యవేక్షణ కరువైందని రైతులు ఆరోపిస్తున్నారు.



వారబంధీ పద్ధతిలో నీటిని విడుదల చేస్తుండటంతో మామిడాల గ్రామంలోని డీ-40 కాల్వకు చేరని నీరు

చివరి వరకు నీరందడం లేదు



కాల్వ చివరి వరకు నీరందడం లేదు. దీంతో బోర్లు కూడా పోయడంలేదు. నేను మొత్తం ఆరు ఎకరాల్లో వరి సాగు చేశా. అందులో మూడు ఎకరాలకు పైగా ఎండిపోయింది. పూర్తిస్థాయిలో నీరు ఇచ్చి ఆదుకోవాలి.

రైతు జేరిపోతుల శంకర్, తిప్పర్తి మండలం, మామిడాల గ్రామం.

వారబంధీ పద్ధతిలోనే నీటి విడుదల

వారబంధీ విధానంలో అయిటిపాముల వైపు ఎనిమిది రోజులు, మరో ఎనిమిది రోజులు తిప్పర్తి మండలానికి నీటిని విడుదల చేస్తున్నాం. ప్రస్తుతం ఎక్కడా రైతుల పొలాలు ఎండుతున్నట్లు మా దృష్టికి రాలేదు. వస్తే తగిన విధంగా నీటి విడుదలపై అధికారులకు తెలియజేస్తాం.

ఎస్ అంజనేయస్వామి డీఈ, ఇరిగేషన్ శాఖ. నల్లగొండ

శంభులింగేశ్వరస్వామి ఆలయంలో ఇష్టారాజ్యం

● పాలకమండలి సభ్యుల తీరుపై భక్తుల అసహనం
● గర్భగుడిలోకి బంధువులను తీసుకెళ్లడంపై అభ్యంతరం



మేళ్లచెరువు, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు శంభులింగేశ్వరస్వామి ఆలయానికి రాష్ట్రంలో ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఇక్కడ వెలిసిన స్వయంభూ శంభులింగేశ్వరుడు ప్రతిరూపం శివలింగం 12 ఏళ్లకు ఒకసారి అంగుళం చొప్పున పెరుగుతూ ఉంటుంది. ఈ స్వయంభువుడికి భక్తుల తాకిడి రోజురోజుకూ పెరుగుతోంది. ఈ ఏడాది మహాశివరాత్రి జాతర ప్రారంభమై మూడురోజులు అవుతున్నా స్వామి దర్శనం కోసం భక్తులు బారులు తీరి మొక్కులు చెల్లించుకుంటున్నారు. అయితే ఆలయ నిర్వాహకులు, పాలకమండలి సభ్యుల తీరుపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. జాతర సందర్భంగా టికెట్ తీసుకున్న భక్తులను నిర్లక్ష్యంగా క్యూలైన్లలో గంటల తరబడి నిలబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాధారణ భక్తులను పట్టించుకోకుండా వీఐపీల సేవలో పాలకమండలి సభ్యులు, అధికారులు తరలిస్తున్నారని ధ్వజమెత్తుతున్నారు. దీంతో ఆలయ ఆదాయానికి పాలకమండలి సభ్యులు, ఉద్యోగులు గండికొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జాతర సందర్భంగా ఉచిత దర్శనం కల్పించాల్సిన అధికారులు సాధారణ భక్తుల నుంచి డబ్బులు వసూలు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

నిధుల దుర్వినియోగం

ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం ఏటా రూ.లక్షల్లో నిధులు మంజూరు చేస్తున్నా నిర్వాహకులు, గ్రామపెద్దలు అరకొర పనులు చేపట్టి నిధులను మళ్లిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. ఏటా జాతర సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చొరవతో ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధుల ద్వారా రూ.కోటి మంజూరు చేసినప్పటికీ ఆలయాన్ని విద్యుద్దీపాలంకరణలోనూ నామమాత్రంగా చేస్తున్నారు. నిధులు పూర్తిస్థాయిలో ఖర్చు చేయకుండా పక్కదారి మళ్లిస్తున్నారనే ఆరోపణలతో ఆలయ నిర్వాహకులపై భక్తులు మండిపడుతున్నారు. అదేవిధంగా ఆలయ పెత్తనందారులుగా చెలామణి అయ్యే కొంతమంది జాతర పరిసర ప్రాంతాలలో ఏర్పాటుచేసిన వినోద కేంద్రాలు నుంచి బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వాలు మారుతున్నా ఈ దళారుల వ్యవస్థను మార్చలేకపోతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. జాతరలో దళారులు చెప్పిందే ఆట, పాడిందే పాటగా సాగుతుందని, అయినా అధికారులు స్పందించడం లేదంటున్నారు.

ప్రశ్నించిన వారిపై దుష్ప్రచారం

శివాలయంలో జరుగుతున్న దౌర్జన్యం, అవకతవకలపై ప్రశ్నించిన భక్తులు, గ్రామస్థులపై ఆలయ నిర్వాహకులు దుష్ప్రచారం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. నిధుల గోల్‌మాల్‌పై ప్రశ్నించిన భక్తులు, స్థానికులు ఆలయ మర్యాదలను దిగజారుస్తున్నారని, శివుడి శాపం తగులుతుందని అంటూ పాలకమండలి సభ్యులు దుష్ప్రచారం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మేళ్లచెర్వు శివాయంలో జరుగుతున్న అవకతవకలపై దృష్టి సారించి దేవుడి పేరుతో దోపిడీ చేస్తున్న వారిని కట్టడి చేయాలని భక్తులు కోరుతున్నారు.

టికెట్ తీసుకున్నా ఆలయ మర్యాదలు అందలేదు



శివాలయంలో ఆర్జీత సేవలు, అభిషేకాలు, పూజలు చేసేందుకు టిక్కెట్ తీసుకున్నా. కానీ ఆలయ పాలకులు మాత్రం క్యూలైన్లలో లేకున్నా, టిక్కెట్ తీసుకోకున్నా ప్రైవేటు వ్యక్తులకు, వారి బంధువులకు గర్భగుడిలోకి తీసుకెళ్లి సకల మర్యాదలు చేసి శాలువతో సత్కరిస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే మీకు దిక్కుఉన్న చోట చెప్పుకోండి అంటున్నారు. మేళ్లచెర్వు ఆలయంలో దళారీ వ్యవస్థను కట్టడి చేయాలి. సామాన్య భక్తులకు సేవలు అందేలా అధికారులు దృష్టి సారించాలి.

పీ కోటిరెడ్డి, శివభక్తుడు

సాధారణ భక్తులకే ప్రాధాన్యం

సాధారణ భక్తులకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. పాలకమండలి సభ్యుల తీరుపై నా దృష్టికి రాలేదు. ఎలాంటి ఫిర్యాదు అందలేదు. నిధుల దుర్వినియోగం అంశం నా పరిధిలో లేదు. ఫిర్యాదులిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా.

- కొండారెడ్డి, ఈవో, మేళ్లచెర్వు శివాలయం

వృద్ధురాలి మెడలో నుంచి పుస్తెలతాడు అపహరణ

చివ్వెంల, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం తిమ్మాపురం గ్రామంలో గురువారం రాత్రి చోరీ జరిగింది. నాగిరెడ్డి ధనమ్మ, భర్త జానకిరెడ్డి దంపతులు తమ ఇంట్లో నిద్రిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించి ధనమ్మ మెడలోని నాలుగు తులాల బంగారు పుస్తెలతాడును అపహరించుకొని పరారయ్యాడు, అదేసమయంలో గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో దుండగుడు పరారయ్యాడు. మెడలో నుంచి తాడు బలవంతంగా లాగడంతో ధనమ్మకు స్వల్ప గాయాలయ్యాయి. దీంతో స్థానికులు డయల్-100కు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. గాయాలతో ఉన్న ధనమ్మను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.

క్రైం పాయింట్ Crime point

లారీని ఢీకొని వ్యక్తి మృతి

దామరచర్ల, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : లారీని వెనక ఢీకొన్న ఘటనలో ద్విచక్రవాహనదారుడు మృతి చెందాడు. మరో చిన్నారికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన నల్లగొండ జిల్లా దామరచర్ల మండలకేంద్రం శివారులో శుక్రవారం జరిగింది. ఇన్‌చార్జి ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం దురాజ్‌పల్లి గ్రామానికి చెందిన ఇరగదిండ్ల నవీన్(27) తల్లి లక్ష్మీ ఇటీవల మిర్చి ఏరేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కారంపూడికి గ్రామానికి వెళ్లారు. నవీన్ పెద్దకుమార్తె శ్రావ్య(3)ను వెంట తీసుకుని మరికొందరు కూలీలతో వెళ్లింది. ఈ క్రమంలో చిన్నారి శ్రావ్యకు రెండురోజుల నుంచి జ్వరం వస్తుండటంతో నవీన్‌కు అతడి తల్లి లక్ష్మీ సమాచారమిచ్చింది. దీంతో నవీన్ గ్రామం నుంచి బైక్‌పై కారంపూడికి వెళ్లి కుమార్తె శ్రావ్యను తీసుకుని తిరిగి ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో వేగంగా వెళ్తున్న లారీ సడన్‌బ్రేక్ వేయడంతో వెనుక నుంచి లారీని ఢీకొట్టాడు. దీంతో తలకు తీవ్రగాయాలై నవీన్ అక్కడికక్కడే మృతిచెందాడు. శ్రావ్యకు తీవ్రగాయాలవడంతో చికిత్సనిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నల్లగొండకు తరలించారు. నవీన్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. నవీన్ భార్య గీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా నవీన్‌కు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరిలో గాయాలపాలై శ్రావ్య పెద్ద కుమార్తె.



తీవ్రగాయాలైన చిన్నారి శ్రావ్య

దొంగతనం కేసులో ఏడు నెలల జైలుశిక్ష

శాలిగౌరారం, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): నడుచుకుంటూ వెళ్లుతున్న మహిళ మెడలో నుంచి బంగారు గొలుసును లాక్కెళ్లిన దొంగలకు ఏడు నెలల జైలు శిక్ష విధిస్తూ నకిరేకల్ కోర్టు జూనియర్ జడ్జి షేక్ అరిఫ్ తీర్పు చెప్పారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. శాలిగౌరారం మండలం మాదారం గ్రామానికి చెందిన చింతల లక్ష్మమ్మ గత సంవత్సరం మే 15న ఇంటి నుంచి వ్యవసాయం పొలం వరకు రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం గానుగబండ గ్రామానికి చెందిన పోలేపాక రమేష్ బైక్‌పై వచ్చి ఆమె మెడలోని బంగారు నల్లపూసల గొలుసును లాకెళ్లాడు. వెంటనే బాధితురాలు లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు అప్పటి శాలిగౌరారం ఎస్ఐ వాసా ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేశారు. విచారణలో భాగంగా ప్రస్తుత ఎస్ఐ డి.సైదులు నిందితుడిని గుర్తించి అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చారు. విచారణలో నేరం రుజువు అయినందను నిందితుడు పోలేపాక రమేష్‌కు నకిరేకల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ షేక్ అరిఫ్ ఏడు నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ఫిర్యాదుదారు తరఫున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.విజయ కేస్ వాదించారు. ఎస్ఐ డి.సైదులు, లైజన్ ఆఫీసర్ రవి, సీడీవో ముక్కామాల రమేష్ ఆధారాలను కోర్టుకు సమర్పించడంతో నిందితుడు పోలేపాక రమేష్‌కు శిక్ష పడింది.

వృద్ధురాలిని హత్య చేసిన కేసులో జీవిత ఖైదు

చౌటుప్పల్ రూరల్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : బంగారు నగల కోసం వృద్ధురాలిని హత్య చేసిన కేసులో నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ భువనగిరి గౌరవ సెషన్స్ కోర్టు శుక్రవారం తీర్పునిచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామానికి చెందిన వృద్ధురాలిని అదే గ్రామానికి చెందిన అయిటి పాముల రామాంజనేయులు(46) బంగారు నగల కోసం 2022లో గొంతుకోసి హత్య చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేసి నిందితుడు రామాంజనేయులును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు ఆధారాలను పరిశీలించిన న్యాయమూర్తి రామాంజనేయులును దోషిగా నిర్ధారిస్తూ జీవిత ఖైదు, రూ.20వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

మూగవేదన

● రహదారిపై సంచారం
● బలహీనమైతే కబేళాకు తరలిస్తూ అక్రమార్కుల దందా

(ఆంధ్రజ్యోతి-భువనగిరి టౌన్)



భువనగిరి పట్టణంలో రహదారులపై పశుసంచారం


మూగజీవుల స్వేచ్ఛా సంచారం వెనుక ఓ వ్యాపారకోణం దాగి ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. పలు ప్రాంతాల నుంచి యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రమైన భువనగిరి గుండా పశుసంపద అక్రమ రవాణా గణనీయంగా పెరిగింది. పలుమార్లు పోలీసులు, పలు సంఘాల కార్యకర్తలు మూగజీవుల అక్రమ రవాణాను అడ్డుకుంటున్నారు. పట్టుబడిన మూగజీవులను నిబంధన ప్రకారం గోశాలకు తరలించాలి. కానీ కొన్నిసార్లు రహదారులపైనే వదిలేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మరికొన్ని సందర్భాలలో పోలీసులతో నిమిత్తం లేకుండానే పలువురు అక్రమ రవాణాను అడ్డుకొని ఆ మూగజీవులను రహదారులపై వదిలేస్తున్నారు. ఇదే అదనుగా ఆ మూగజీవాలను మరికొద్దిమంది కొద్దిరోజుల పాటు తమ ఆధీనంలోనే ఉంచుకొని ఆ తర్వాత రహదారులపై వదిలేస్తున్నారు. ఇదే అదనుగా మరికొందరు బలహీనంగా ఉన్న ఆవులను, ఎద్దులను సంతలలో తక్కువ ధరకు కొనుగోలు చేసి రహదారులపై వదిలేస్తున్నారు. ఇలా తక్కువ ధరతో లేదా ఉచితంగా పలుమార్గాల్లో సేకరించిన పశుసంపదను రహదారులపైకి వదిలిపెట్టి వాటి సంచారాన్ని రహస్యంగా గమనిస్తుంటారు. దీంతో ఆ మూగజీవులు రహదారుల వెంట దొరికిందల్లా తింటుండగా మరికొందరు సెంటిమెంట్ లేదా భక్తిభావంతో అందిస్తున్న పండ్లు, తదితర ఆహారాన్ని తింటూ జీవిస్తుంటాయి. దీంతో బలహీనంగా ఉండే జీవాలు కొద్దికాలానికి బలంగా రూపుమారుతున్నాయి. మరికొన్ని సరైన ఆహారం లభించక బలహీనపడుతున్నాయి. అయితే బలహీన జీవాలను వదిలేసి బలంగా తయారైన జీవాలను రహస్య కాపలాదారులు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో రహదారుల వెంట కొన్నిరోజుల తేడాతో కొత్త జంతువులు కనిపిస్తున్నాయి. ఈ తతంగంలో అన్ని వర్గాల ప్రజలు ఉన్నట్లు కూడా ప్రచారమవుతోంది. మునిసిపల్, పోలీస్ శాఖలు సమన్వయంతో జీవాల భద్రతతో పాటు పట్టణమంతటా మూగజీవాల సంచారాన్ని అరికట్టాలని కోరుతున్నారు. అదేసమయంలో పశుసంపద అక్రమ రవాణాను అడ్డుకుంటున్న సంఘాల కార్యకర్తలు కూడా స్వాధీనం చేసుకున్న ఆవులను, ఎద్దులను గోశాలకు తరలించే బాధ్యతను విస్మరించవద్దని వాహనాదారులు అంటున్నారు.

నమో నారసింహ

● నేటినుంచి లక్ష్మీనారసింహుడి బ్రహ్మోత్సవాలు ● 8న లక్ష్మీనరసింహుల కల్యాణం.. 9న దివ్య విమాన రథోత్సవం ● శాస్త్రోక్తంగా తిరుకల్యాణోత్సవాలు



మిరుమిట్లు గొలిపే కాంతుల్లో ప్రధాన ఆలయం



విద్యుద్దీపాల వెలుగుల్లో నృసింహ క్షేత్రం

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభంకానున్నాయి. విశ్వశాంతి, లోక కల్యాణంకోసం బ్రహ్మాది దేవతలు ఆహుతులుగా పాంచరాత్రగమ శాస్త్రరీతిలో నేటినుంచి 11వ తేదీ వరకు నిర్విఘ్నంగా 11 రోజులపాటు అంగరంగ వైభవంగా వార్షికోత్సవాలు జరుగనున్నాయి. ఈ ఉత్సవాల్లో ఈ నెల 7న స్వామివారి ఎదుర్కోలు ఉత్సవం, 8న తిరుకల్యాణోత్సవం, 9న దివ్య విమాన రథోత్సవం ఈ మూడు ముఖ్య ఘట్టాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): మహిమాన్విత స్వయంభు పంచనారసింహ క్షేత్రం ప్రాచీన శిల్ప కళా సౌరభాలతో విశ్వక్షేత్రంగా విరాజిల్లుతోన్న ఆలయంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆగమశాస్త్రానుసారం నిర్వహిస్తున్నారు. ఈ నెల 8న శాస్త్రోక్తంగా నిర్వహించే స్వామివారి తిరుకల్యాణ మహోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్వామివారికి అమ్మవారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్నారు. ఆలయ ప్రాశాస్త్యం, లోక కల్యాణం కోసం 11రోజులపాటు జరిగే దేవదేవుడి బ్రహ్మోత్సవాలకు ఈనెల1న మొదటి రోజు విశ్వక్సేనుడికి పూజ, స్వస్తివాచనం, అంకురార్పణ, మృత్సంగ్రహణ కార్యక్రమాలతో ఉత్సవాలకు శ్రీకారం చుడతారు. 2న ధ్వజారోహణంతో గరుత్మంతుడి ఆవాహన జరిపి అష్టదిక్పాలకు, ముక్కోటి దేవతలకు భేరీపూజలతో దేవతాహ్వానం ఆలయ అర్చక, రుత్విక బృందం చేపట్టనున్నారు. 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు స్వామి వారిని పెళ్లి కొడుకుగా ముస్తాబుచేసి రోజుకో అలంకరణలతో ఏడు అలంకరణలు, ఎనిమిది వాహన సేవల్లో ఊరేగిస్తారు. ఉదయంపూట మత్స్య, వటపత్రశాయి, మురళీకృష్ణుడు, గోవర్ధనగిరిధారి, జగన్మోహిని, శ్రీరామ, శ్రీ మహావిష్ణువు అలంకరణలు, రాత్రిపూట శేష, హంస, పొన్న, సింహ, ఎదుర్కోలు ఉత్సవం నాడు అశ్వ, తిరు కల్యాణం నాడు గజ వాహనం, అదేవిధంగా ఉదయం పూట కల్యాణం రోజు హనుమంత, రథోత్సవం రోజు గరుడ వాహనంలో మొత్తం ఎనిమిది వాహన సేవల్లో భక్తులకు స్వామివారు దర్శనమిస్తారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో వినియోగించేందుకు స్వామివారి వాహనాలు సిద్ధంచేశారు.

సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రత్యేక వేదిక



సాంస్కృతిక కార్యక్రమాలకు ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక

కళ ప్రదర్శన, తిరుకల్యాణోత్సవం నిర్వహించేందుకు ఆలయ ఉత్తర (రథశాల ఎదురు) తిరువీధిలో ప్రత్యేకంగా వేదికను ఏర్పాటుచేశారు. ఈ బ్రహ్మోత్సవ కల్యాణ వేడుకలలో ముఖ్య ఘట్టాలైన ఎదుర్కోళ్లోత్సవం, తిరుకల్యాణోత్సవం, దివ్యవిమాన రథోత్సవం అనంతరం 10న చక్రతీర్థస్నానం వైభవంగా నిర్వహిస్తారు. చివరి రోజు 11న అష్టోత్తర శతఘటాభిషేకం, శృంగార డోలోత్సవంతో ఉత్సవాలు పరిసమాప్తమవుతాయి. పాంచరాత్ర ఆగమశాస్త్రరీతిలో ప్రధానార్చకుల పర్యవేక్షణలో అర్చక బృందం, వేద పండితుల వేద మంత్రాలు ప్రబంధ పారాయణాలు, నిత్య హవనాల మధ్య అత్యంత శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. ఉత్సవాల సందర్భంగా నేటినుంచి 9వ తేదీ వరకు ధార్మిక, సాహిత్య, సంగీత మహాసభలు నిర్వహించేందుకు ఆలయ ఈశాన్య దిక్కులో ప్రత్యేక సంగీత కళాతోరణం సిద్ధం చేశారు. తొలిరోజు ఉదయం 6 నుంచి 9 గంటల వరకు సహస్రావధాని పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు నృసింహ వైభవం ఆధ్యాత్మిక ప్రవచనాలు చేస్తారు. భువనగిరి జోన్ డీసీపీ ఎం. రాజేష్‌చంద్ర పర్యవేక్షణలో యాదగిరిగుట్ట ఏసీపీ రమేష్ సారథ్యంలో ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఈవో ఏపూరి భాస్కర్‌రావు తెలిపారు.

వైభవంగా ఊంజల్ సేవ

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శుక్రవారం సువర్ణ పుష్పార్చన, అమ్మవారికి ఊంజల్ సేవోత్సవం వైభవంగా కొనసాగాయి. ఆగమశాస్త్రరీతిలో వేడుకలు నిర్వహించిన అర్చకులు వేకువజామున సుప్రభాతసేవతో స్వయంభువులను మేల్కొలిపి పంచామృతాలు, వేదమంత్ర పఠనాలతో అభిషేకం, తులసీదళాలు, కుంకుమతో అర్చించారు. ప్రాకార మండపంలో హోమం, నిత్యకల్యాణం సంప్రదాయరీతిలో కొనసాగాయి. సాయంత్రం ప్రధానాలయంలో కొలువుదీరిన ఆండాల్ అమ్మవారికి పట్టువస్త్రాలు, ముత్యాలు, బంగారు ఆభరణాలతో దివ్యమనోహరంగా అలంకరించి సేవలో తీర్చిదిద్దారు. అమ్మవారి సేవను ఆలయ తిరువీధుల్లో ఊరేగించిన అర్చకులు ప్రాకార మండపంలోని అద్దాల మండపం ఊయలలో అధిష్ఠింపజేశారు. అర్చకుల వేదమంత్ర పఠనాలు, ఆస్థాన విద్వాంసుల మంగళవాయిద్యాలు, మహిళా భక్తుల మంగళ నీరాజనాల నడుమ ఊంజల్ సేవోత్సవం నేత్రపర్వంగా సాగింది. పాత గుట్ట ఆలయంలో నిత్యపూజలు సాంప్రదాయరీతిలో కొనసాగాయి. అనుబంధ శివాలయంలో పర్వతవర్ధిని రామలింగేశ్వర స్వామి వారికి నిత్య పూజలు, యాగశాలలో చండీహోమం శైవాగమ పద్ధతిలో చేపట్టారు.



ఊంజల్‌సేవ నిర్వహిస్తున్న అర్చకులు

శివరాత్రి ఉత్సవాలు పరిసమాప్తం

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహుడి సన్నిధిలో అనుబంధ ఆలయమైన రామలింగేశ్వరాలయంలో శుక్రవారం మహాపూర్ణాహుతి, త్రిశూల స్నాన ఘట్టాలతో శివరాత్రి మహోత్సవాలు పరిసమాప్తమయ్యాయి. ఆలయంలో చరమూర్తులను కొలుస్తూ నిత్యపూజలు జరిపిన అర్చకులు యాగశాలలో నిత్య హవనాలు, శివపంచాక్షరీ జపాలు, నందీశ్వర పారాయణాలు, పంచసూక్త పఠనాలు, మూలమంత్ర జపాలు, మహాపూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను కొలుస్తూ ఆలయ మండపం ఎదుట పరమేశ్వరుడి ఆయుధమైన త్రిశూలానికి షోడశోపచార పూజలు చేశారు. మహోత్సవాల్లో భాగంగా త్రిశూల తీర్థ స్నాన వేడుకలను వేద మంత్ర పఠనాలతో, మంగళవాయిద్యాల నడుమ నిర్వహించారు. రాత్రి వేళ డోలారోహణ మహోత్సవాన్ని సంప్రదాయరీతిలో చేపట్టారు. సాయంత్రం స్తోత్ర, వేద, నమక, చమక, పారాయణాలు, మంత్ర పుష్ప పఠనాలు, సోమకుంభార్చనలు, మూలమంత్ర పారాయణాలు నిర్వహించారు. శివపార్వతుల ఏకాంత శృంగార డోలోత్సవ వేడుక విశ్వశాంత్యర్థం నిర్వహణతో ఉత్సవాలు పరిసమాప్తం అయ్యాయి. ఈ విశేష పూజాపర్వాలను దేవస్థాన ప్రధాన పురోహితుడు గౌరీభట్ల సత్యనారాయణ శర్మ, ప్రధానార్చకులు గౌరీభట్ల నరసింహరామశర్మ నిర్వహించగా ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి, ఈవో ఏపూరి భాస్కర్‌రావు, డీఈవో దోర్బల భాస్కశర్మ, ఏఈవోలు ప్రతాప నవీన్ కుమార్‌శర్మ, గజ్వెల్లి రమేష్‌బాబు, రఘు, జూశెట్టి కృష్ణ, పర్యవేక్షకులు దీరావత్ రామరావునాయక్, రాజన్‌బాబు, వాసం వెంకటేశ్వర్లు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



ఊరేగింపు నిర్వహిస్తున్న అర్చకులు, సిబ్బంది

కళా వైభవం.. నృసింహ క్షేత్రం

శతాబ్దాల చరిత గల మహిమాన్విత, ఆధ్యాత్మిక క్షేత్రం. పర్యాటకంగా కూడా ప్రసిద్ధిగాంచిన యాదగిరిగుట్ట పంచనారసింహుల దివ్యక్షేత్రంలో స్వామివారి నిత్యారాధనలకు ఇచ్చిన ప్రాధాన్యం ఇక్కడ ఉత్సవాలతోపాటు ఏటా నిర్వహించే ధార్మిక, సాహిత్య, సాంస్కృతిక, సంగీత సభలు బహుళ ప్రాచుర్యం పొందాయి. యాదగిరీశుడి సన్నిధిలో సుమారు 165 ఏళ్లకు పూర్వమే బాపట్ల లక్ష్మీకాంతయ్య అనే వాగ్గేయకారుడు ఇక్కడ సంగీత కార్యక్రమాలు ప్రారంభించారు. అదేవిధంగా సహజ కవి, వాగ్గేయకారుడు ఈగ బుచ్చిదాసు కూడా తన కీర్తనలతో స్వామివారిని ఆరాధించారు. స్వామివారి ప్రభవను కొనియాడుతూ చేసిన బాపట్ల లక్ష్మీకాంతయ్య, ఈగ బుచ్చిదాసు కీర్తనల సేకరణ, ముద్రణకు నోచకపోవడంతో అధునిక తరానికి అందుబాటులో లేకుండాపోయాయి. వర్ధమాన కవుల పద్య శతకాలు, కవితా సంపుటాలు వందల, వేల సంఖ్యలో ఉన్నాయి. ఆలయ ఆస్థాన పండితుడైన వంగీపురం నర్సింహాచార్యులు రచించిన స్వామివారి నిత్యారాధన సుప్రభాత సేవ, ప్రపత్తి, స్తోత్రం, మంగళాశాసనం నేటికీ నిత్యార్చనలుగా వినిపిస్తుండటం విశేషం. ఇక్కడ ప్రాచుర్యం పొందిన ధార్మిక, సాహిత్య, సాంస్కృతిక సభలను గుర్తించిన నిజాం ప్రభుత్వం కూడా వీటిని పోషించింది. కొన్ని దశాబ్దాలపాటు తిరుపతి వేంకట కవులలో ఒకరైన దివాకర్ల వెంకటావధాని ఆస్థాన పండితుడిగా కొనసాగుతూ బహుళ ప్రాచుర్యం కలిగించారు. ప్రసిద్ధ గాయకులు మంగళంపల్లి బాలమురళీకృష్ణ, దాశరథి రంగాచార్య, సాలూరి రాజేశ్వర్‌రావు, కాళోజి నారాయణరావు, ఆచార్య తిరుమల, డాక్టర్ సి.నారాయణరెడ్డివంటి ఎందరో మహామహులతోపాటు వివిధ కళారంగాలకు చెందిన ప్రముఖులు నృసింహుడి సన్నిధిలో ఇక్కడ నిర్వహించన సభల్లో భాగస్వాములైన వారే. స్థానాచార్యులు గోవర్ధనం నర్సింహాచార్యులు గ్రంథస్తం చేయగా 1970లో అప్పటి దేవాదాయ శాఖ మంత్రి పీవీ నర్సింహారావు ఆవిష్కరించారు.



లక్ష్మీకాంతయ్య (ఫైల్)



నృత్యం చేస్తున్న కళాకారిణి(ఫైల్)

ఉపాధ్యాయుల తీర్పుపై ఉత్కంఠ

(5వపేజీ తరువాయి)

సర్వోత్తంరెడ్డి, స్వతంత్ర అభ్యర్థి సుందర్‌రాజ్‌యాదవ్‌కు మొదటి ప్రాధాన్య ఓట్లు ఎక్కువగా పోలయ్యాయని అంచనా. అయితే బహుముఖ పోటీ నెలకొనడంతో మొదటి ప్రాధాన్య ఓట్లలో ఎవరికీ కోటా రావడం కష్టమేనని తెలుస్తోంది. దీంతో ద్వితీయ ప్రాధాన్య ఓట్లే కీలకంగా మారనున్నాయని భావిస్తున్నారు. ఎలిమినేషన్ ప్రక్రియ మొదలయ్యాక స్వతంత్ర అభ్యర్థులు బరి నుంచి తప్పుకున్నాక, ఎక్కువగా మొదటి ప్రాధాన్య ఓట్లు పోలై ఎలిమినేట్ అయ్యే అభ్యర్థుల్లో దక్కిన ద్వితీయ ప్రాధాన్య ఓట్లు ఎవరు అధికంగా రాబడితే వారిని విజయం వరిస్తుందని ఉపాధ్యాయవర్గాలు అంచనా వేస్తున్నాయి. మరోవైపు ఈ ఎన్నికల్లో కీలక ఫ్యాక్టర్‌గా భావిస్తున్న గురుకులాలు, కేజీబీవీలు, ఆదర్శ, ఆశ్రమ పాఠశాలలు, వ్యాయామ, భాషాపండితులు, ప్రైవేట్ ఉపాధ్యాయుల ఓట్లలో మెజార్టీ ఓట్లు ఎవరికి వచ్చాయనే అంశం కూడా విజేతను నిర్ణయించనుందని విశ్లేషిస్తున్నారు. మొత్తంగా ద్వితీయ ప్రాధాన్య ఓట్ల లెక్కింపు తప్పనిసరిగా ఉంటుందని అంచనావేస్తున్నారు.

ఇచ్చిన డబ్బుపై ఆరా తీస్తున్న అభ్యర్థులు

ఈ ఎన్నికల్లో గతానికిభిన్నంగా పోటీని సవాల్‌గా తీసుకున్న కొందరు కీలక అభ్యర్థులు ఉపాధ్యాయులను ఆకర్షించేందుకు నగదు పంపిణీ చేపట్టినట్టు తెలుస్తోంది. అయితే పంపిణీ చేసేందుకు వినియోగించిన ప్రతినిధులు కొన్ని ప్రాంతాల్లో అభ్యర్థులు, సంఘాల అంచనాల మేరకు చెల్లింపులు చేయలేదని అభ్యర్థులకు, సంఘాల ముఖ్యనేతలకు ఫిర్యాదులు వెళ్లాయి. దీంతో వారు ఈ అంశంపై ఆరా తీస్తున్నారని చర్చ సాగుతోంది. ప్రధానంగా ముగ్గురు అభ్యర్థులకు సంబంధించి క్షేత్రస్థాయిలో కొన్ని ప్రాంతాల్లో నిర్ణయించుకున్న ప్రకారం పంపిణీ జరగలేదని, దీనిపై ఇప్పటికే సదరు అభ్యర్థులకు పూర్తి సమాచారం వచ్చిందని, కౌంటింగ్ పూర్తయ్యాక దీనిపై ఏం చేయాలనే అంశంపై నిర్ణయం తీసుకుందామని ఫిర్యాదు చేసిన వారికి తెలిపినట్టు ప్రచారం సాగుతోంది.

3న కౌంటింగ్‌కు సన్నాహాలు

ప్రతిష్ఠాత్మకంగా సాగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక కౌంటింగ్ నల్లగొండలోని ఆర్జాలబావి ప్రాంతంలోని స్టేట్‌వేర్‌హౌసింగ్ గోదాముల వద్ద చేపట్టేందుకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే గట్టి బందోబస్తు నడుమ స్ట్రాంగ్‌రూమ్‌లను ఏర్పాటు చేశారు. పోలింగ్ బాక్సులన్నీ స్ట్రాంగ్‌రూముల్లో భద్రపరిచాక అభ్యర్థుల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్ దగ్గరుండి తాళాలువేసి సీల్ వేయించారు. తిరిగి కౌంటింగ్ జరిగే 3వ తేదీన వీటిని తెరిచి లెక్కిస్తారు.

అఖండ జ్యోతికి ఘన స్వాగతం

బీబీనగర్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా హైదరాబాద్ బర్కత్‌పుర లోని యాదగిరి భవన్ నుంచి యాదాద్రికి బయలు దేరిన నర్సింహస్వామి అఖండ జ్యోతి రథ యాత్ర శుక్రవారం బీబీనగర్‌కు చేరుకుంది. జిల్లా సరిహద్దు కొండమడుగు మెట్టు వద్ద స్థానిక నేతలు, ప్రజలు స్వాగతం పలికి బీబీనగర్ పట్టణం వరకు వెంట నడిచారు. ఇక్కడ పట్టణ ప్రముఖులు, వివిధ పార్టీల నేతలు అఖండజ్యోతికి ఘన స్వాగతం పలికారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా అఖండ జ్యోతి ఊరేగింపు కొనసాగింది. మహిళలు మంగళహారతులతో ఎదురేగి అఖండ జ్యోతిని దర్శించుకున్నారు. అనంతరం రహదారి బంగ్లాలో బాంబినో కంపెనీ యాజమాన్యం ఆధ్వర్యంలో రథయాత్ర సిబ్బంది, భక్తులకు వివిధ రకాల అల్పాహారాన్ని అందజేశారు. కొంత సేపు సేదతీరిన తర్వాత సాయంత్రం 4గంటలకు అఖండ జ్యోతి తిరిగి యాదాద్రివైపు బయలు దేరి వెళ్లింది. కార్యక్రమంలో అఖండ జ్యోతి కమిటీ జిల్లా అధ్యక్షులు కాసుల సత్యనారాయణ గౌడ్, తాజామాజీ జడ్పీటీసీ గోళి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు, నాయకులు పొట్టోళ్ల శ్యాంగౌడ్, ఆగమయ్య గౌడ్, కాసుల ఆంజనేయులు గౌడ్, రఘునందన్ గౌడ్, పొట్ట నవీన్, బెండ ప్రవీణ్, శ్రీనివాస్ గౌడ్, మహేశ్ గౌడ్, ఉప్పలయ్య, శ్రీకాంత్, శివకుమార్, బాంబినో యూనిట్ ఇంచార్జి శాస్త్రీ, సీనియర్ మేనేజర్ ఎండి రఫీక్, విశ్వనాద్, చంద్రమోహన్ పాల్గొన్నారు.



స్వాగతం పలుకుతున్న బీబీనగర్‌వాసులు

పచ్చల సోమేశ్వరాలయంలో అగ్నిగుండాలు



ఆలయ ఆవరణంలో అగ్నిగుండాల కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

నల్లగొండ కల్చరల్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా పానగల్‌లోని పచ్చల సోమేశ్వరాలయంలో శుక్రవారం తెల్లవారుజామున ఆలయ ఆవరణలో అగ్నిగుండాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేకంగా అలకరించిన పల్లకిలో స్వామివారిని ఆసీనులను చేసి అగ్నిగుండాలను దాటించారు. అదేవిధంగా స్వామివారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నవీన్‌శర్మ, కృష్ణతేజశర్మ, పల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, గజ్జి సురేష్, ఈసం లింగయ్య, చాపల యాదయ్య, మల్లేష్, గుండెబోయిన యాదయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి

నల్లగొండటౌన్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ ముస్తఫా తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ చేసిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులపై కేసులన్నింటినీ వెంటనే ఎత్తివేయాలని, ఉద్యమకారులకు ఒక ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యమకారులు పాల్గొన్నారు.

సాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటి మట్టం	590.00 అడుగులు
టీఎంసీలు	312.0450
ప్రస్తుత నీటి మట్టం	529.90
టీఎంసీలు	167.9514
ఎడమకాల్వకు నీటి విడుదల	8986
కుడికాల్వకు	7033
విద్యుత్ కేంద్రం ద్వారా	నిల్
క్రస్ట్ గేట్ల ద్వారా	నిల్
ఎస్ఎల్‌బీసీ ద్వారా	1500 క్యూసెక్కులు
వరద కాల్వ ద్వారా	280 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో	నిల్
అవుట్‌ఫ్లో	17,799 క్యూసెక్కులు
ఎన్ని గేట్ల ద్వారా	0

పులిచింతల ప్రాజెక్టు

పూర్తిస్థాయి నీటి నిల్వ	45.77 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ	34.54 టీఎంసీలు
పులిచింతలకు నీటి రాక	నిల్
అవుట్‌ఫ్లో	2000 క్యూసెక్కులు
ఎన్ని గేట్ల ద్వారా	0

మూసీ నీటిమట్టం

పూర్తిస్థాయి నీటి మట్టం	645 అడుగులు
టీఎంసీలు	4.46 టీఎంసీలు
ప్రస్తుత నీటి మట్టం	634.48 అడుగులు
టీఎంసీలు	2.09 టీఎంసీలు
ఎన్ని గేట్ల ద్వారా	నిల్
ఇన్‌ఫ్లో	నిల్
అవుట్‌ఫ్లో	659.05 క్యూసెక్కులు

గోదారమ్మ చి'వరి'కి చేరదాయె!

(5వపేజీ తరువాయి)

పట్టింపు లేకుండా పోయింది. బీఆర్ఎస్ పాలనలో ఆయకట్టు చివరి వరకు నీళ్లు వచ్చేలా గతంలో చర్యలు తీసుకుఆన్నరు. మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి గోదావరి జలాలు చివరి వరకు చేరాలని ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహించి డీబీఎం-71 చివర ఉన్న పెన్‌పహాడ్ మండలం మాచారం గ్రామ శివారులోని చెరువులను నీటితో నింపించారు. కాల్వల్లోకి నీళ్ల విడుదల చేయగానే మొదటగా చివరికి పంపించాలని, ఆయకట్టు చివరి నుంచి మొదటికి నీళ్లు రావాలని అధికారులకు సూచించారు. దీంతో ఆయకట్టు చివరి నుంచి మొదటి వరకు ఉన్న చెరువులను నింపేవారు. దీంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగలేదు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగా, శ్రీరాంసాగర్ నీటి విడుదలపై ప్రజాప్రతినిధులకు, అధికారులకు పట్టింపు లేకుండా పోయిందని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే అర్వపల్లి, మద్దిరాల నూతనకల్, ఆత్మకూర్(ఎస్), పెన్‌పహాడ్, నడిగూడెం, మోతె మండలాల్లో పలువురి రైతుల పొలాలు ఎండిపోయాయి. గోదావరి జలాలు వారబంధీ విధానంలో చివరి వరకు వస్తే వాటి ద్వారా చెరువులు, కుంటలు నింపుకునే అవకాశం ఉంటుంది. దీంతో భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉంది. అప్పుడు రైతులు కేవలం కాల్వ నీటిపైనే కాకుండా బోర్లు, బావులు, చెరువుల ఆధారంగా పొలాలను కాపాడుకునే అవకాశాలు ఉన్నాయి.



నెమ్మికల్లులో ఎండిన పంట పొలం

ఆందోళనలు చేస్తున్న రైతులు

శ్రీరాంసాగర్ ఆయకట్టు చివరి భూములకు నీరందకపోవడంతో పంటలు సాగు చేసిన రైతులు ఆందోళనలు చేస్తున్నారు. నీళ్ల రాక పంటలు ఎండిపోవడంతో చేసేది లేక పంట పొలాల్లోనే నిరసన వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది రైతులు ఎండిన పొలాల్లో పశువులను మేపుతున్నారు. మరి కొందరు రైతులు పంటకు నిప్పు పెట్టి తగలబెడుతున్నారు. రైతుల ఆందోళనలకు పలు రైతు సంఘాలు మద్దతు తెలుపుతున్నాయి. ఇప్పటికే పలు ప్రాంతాల్లో రాస్తారోకోలు, కలెక్టరేట్ వద్ద ధర్నాలు జరిగాయి.

పొలం ఎండింది



శ్రీరాంసాగర్ నీళ్ల వస్తాయని మూడు ఎకరాల్లో వరి సాగు చేశా. నీరు వారబంధీ విధానంలో వచ్చినా పొలం ఎండిపోయేది కాదు. సాగు చేసిన మూడు ఎకరాలు పూర్తిగా ఎండిపోయింది. చేసేది లేక పశువులను మేపా. మూడు ఎకరాలు సాగు చేసినందుకు లక్ష వరకు ఖర్చు వచ్చింది. ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి.

ధరావత్ లోక, రైతు, చినగారకుంటతండా, పెన్‌పహాడ్

రెండు ఎకరాల్లో పొలం ఎండింది



నాకున్న నాలుగెకరాల్లో వరి సాగు చేశా. ఎస్సారెస్పీ నీరు వస్తుందని పంటసాగుచేయగా, నీరందక 2 ఎకరాల పొలం పూర్తిగా ఎండిపోయింది. పొలం ఎండిపోవడంతో రూ.40వేల వరకు పెట్టిన పెట్టుబడి వృథా అయింది.

దాసరి సైదులు, ముక్కుడుదేవులపల్లి, ఆత్మకూర్(ఎస్) మండలం

వారబంధీ విధానంలో నీటిని విడుదల చేస్తున్నాం

ఎస్సారెస్పీ రెండో దశ కింద వారబంధీ విధానంలో నీటిని విడుదల చేస్తున్నాం. మార్చి చివరి వరకు నీటిని విడుదల చేస్తాం. నెలలో 15 రోజులు నీరు విడుదలవుతుంది. రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని ప్రభుత్వం ముందే ప్రకటించింది. అయితే ఆయకట్టు కింద రైతులు ఎక్కువగా వరి సాగు చేశారు. దీంతో నీటి వినియోగం పెరిగి సరిపోవడం లేదు. దీంతో రైతులు సాగు చేసిన పొలాలు ఎండిపోతున్నాయి. చివరి భూములకు నీరందించేందుకు కృషి చేస్తున్నాం.

రమేష్‌బాబు, నీటిపారుదల శాఖ సీఈ, సూర్యాపేట

CLASSIFIEDS

శక్తి పీఠ యాత్రలు

★ 10 శక్తి పీఠాలు, 10 జ్యోతిర్లింగాలు, నేపాల్, కాట్మండు, ముక్తినాథ్, వైద్యనాథ్, సోమనాథ్, ద్వారక, వాగేశ్వర్, 15 రోజులు స్లీపర్ బస్సు, రూ.25000/- హైదరాబాద్, సూర్యాపేట నుండి వి. హనుమంతరావు, సెల్: 9848782131

AJY_ 223943

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

4 Lines CLASSIFIED

NLG+SRPT+YGT (3Dist)

210/-Only

Extra Line 45/- Only

For Ads Contact :

NALGONDA DIST 9985413365 9985413656

SURYAPET DIST 9703618713, 9985401015

YADADRI BHONGIRI DIST 9985410384

'సోమేశ్వర శివజ్ఞాన పీఠానికి చెర్వుగట్టు క్షేత్రానికి సంబంధం లేదు'

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): చెర్వుగట్టు దేవస్థాన ప్రధాన పూజారి పోతులపాటి రామలింగేశ్వరశర్మకు చెందిన సోమేశ్వర శివజ్ఞాన పీఠానికి చెర్వుగట్టు దేవస్థానానికి ఎలాంటి సంబంధం లేదని ఆలయ ఈవో నవీన్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కొంత మంది భక్తుల్లో ఉన్న అయోమయాన్ని తొలగించేందుకే ఈ ప్రకటన చేస్తున్నట్లు తెలిపారు. సోమేశ్వర శివజ్ఞాన పీఠంలో నిర్వహించే ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు చెర్వుగట్టు క్షేత్రానికి సంబంధం లేదని భక్తులు గ్రహించాలని ఈవో సూచించారు.

నేడు స్వర్ణకార సంఘం జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

రామగిరి, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): స్వర్ణకార సంఘం జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని పట్టణంలోని విశ్వబ్రాహ్మణ వసతిగృహంలో శనివారం నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రాచకొండ గిరి, ప్రధాన కార్యదర్శి ఇనుగుర్తి గోపి తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో పాటు శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి, మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొననున్నట్లు తెలిపారు. జిల్లాలోని స్వర్ణకార సభ్యులందరూ హాజరు కావాల్సిందిగా వారు కోరారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్లు

- జనావాసాల మధ్య ఏర్పాటు
- రక్షణ చర్యలు చేపట్టని అధికారులు
- భయాందోళనలు ప్రజలు





ఫెన్సింగ్ కూడా లేని రవీంద్రనగర్ రోడ్డులో ట్రాన్స్‌ఫార్మర్

నల్లగొండటౌన్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): రక్షణ లేని ట్రాన్స్‌ఫార్మర్లతో ప్రమాదం పొంచి ఉంది. ముఖ్యంగా పాఠశాలలు, ఇళ్ల సమీపంలో, రహదారుల వెంట ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయి. పట్టించుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుండటంతో ఆయా దారిలో వెళ్లే ప్రజలు, చిన్నారులు భయాందోళనకు గురవుతున్నారు. పట్టణంలో రోజు రోజుకు పెరుగుతున్న విద్యుత్ వినియోగదారుల సంఖ్యకు అనుగుణంగా విద్యుత్ లైన్‌ల విస్తరణ కూడా జరుగుతోంది. అయితే తదనుగుణంగా విద్యుత్ సరఫరాలో ఎ లాంటి అవాంతరాలు తలత్తెకుండా అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేసే సమయంలో తీసుకోవాల్సిన కనీస నిబంధనలను కాంట్రాక్టర్లు మరిచిపోతున్నారు. పనులను పర్యవేక్షించాల్సిన అధికారులు సైతం చూసి చూడనట్లుగా వ్యవరిస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.

80 వేలకు పైగా విద్యుత్ కనెక్షన్లు

జిల్లా కేంద్ర పరిధి రోజురోజుకు విస్తరించడం, ఇటీవల నూతన వెంచర్లు ఏర్పాటుతో విద్యుత్ వినియోగంతోపాటు వినియోగదారుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతుంది. అధికారుల లెక్కల ప్రకారం పట్టణంలో విద్యుత్ వినియోగదారుల సంఖ్య అన్ని కేటగిరిలు కలిపి సుమారు 90 వేలకు చేరింది. ఇందుకు అనుగుణంగా యాక్షన్ ప్లాన్‌లో భాగంగా విద్యుత్ లోవోల్టేజీ నివారణకు చర్యలు చేపట్టారు. ఎక్కడ కూడా సమస్య ఉత్పన్నం కాకుండా అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. అయితే అధికారుల అలసత్వం, కాంట్రాక్టర్ల కక్కుర్తి కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అనేక సెంటర్లలో రక్షణ లేని ట్రాన్స్‌ఫార్మర్లతో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. కొన్ని చోట్ల ఫెన్సింగ్ లేక, మరికొన్ని చోట్ల తక్కువ ఎత్తులో ఉండి ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. పట్టణంలోని రవీంద్రనగర్‌లోని కామేశ్వర్‌రావు కాలనీకి వెళ్లే మార్గంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు ఎలాంటి ఫెన్సింగ్, కంచె లేకపోవడంతో ప్రమాదభరితంగా మారింది. ఆ దారిలో నిత్యం అనేక మం దితో పాటు పాఠశాల విద్యార్థులు రాకపోకలు కొనసాగిస్తుంటారు. అధికారు దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంతో ఆ కాలనీవాసులు వార్డు కౌన్సిలర్ పేరుతో ప్రమాద హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసుకున్నారు. అదేవిధంగా రైల్వేస్టేషన్‌కు వెళ్లే మార్గంలో ఫ్లై ఓవర్ కింద ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌కు ఎలాంటి ఫ్యూజు బాక్సులు లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. దీంతో పాటు ఇండోర్ స్టేడియం, అంబేడ్కర్ ఆడిటోరియం మధ్యలో ఉన్న ట్రాన్స్‌ఫార్మ కింద ఉండటం, ఎలాంటి కేబుల్ ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదకరంగా మారింది. వీటికి తోడు అనేక కాలనీల్లో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లకు ఎలాంటి ఫెన్సింగ్ లేకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో ననే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి



రోడ్లు, ఇళ్ల మధ్య ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ఫెన్సింగ్ లేకుంటే కంచెను ఏర్పాటు చేయాలి. ముఖ్యంగా రోడ్ల వెంట ఉండే వాటికి ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అక్కడక్కడా ట్రాన్స్‌ఫార్మర్లు తక్కువ ఎత్తులో ఉండటం, మరి కొన్ని చోట్ల ఫ్యూజ్ బాక్సులు లేకపోవడంతో తీగలను చిన్నారులు పట్టుకునే అవకాశం కూడా ఉంది. అదేవిధంగా మూగ జీవాలు సైతం మేతకు వెళ్లి ప్రమాదాల బారినపడే అవకాశం ఉంది. అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలి.

\- నూల కోటప్ప

తమ దృష్టికి వచ్చాయి

పట్టణంలో అక్కడక్కడా ట్రాన్స్‌ఫార్మర్లకు ఫెన్సింగ్‌లు లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని తమ దృష్టికి వచ్చింది. అత్యవసరంగా ఉన్న వాటికి సంబంధించి దీనిపై సంబంధిత ఏఈల ద్వారా నివేదికలు తెప్పించుకున్నాం. బడ్జెట్ రాగానే వెంటనే పనులు ప్రారంభించి రక్షణ చర్యలు చేపడుతున్నాం. ప్రజలు కూడా ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద చెత్త వేయడం తగదు. డీటీఆర్ పరిసరాలు శుభ్రంగా ఉంటే ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉంటాయి.

\- వేణుగోపాలాచార్యులు, ఏడీఈ, నల్లగొండ.

నిరంతరాయంగా వెలుగుతున్న వీధిలైట్లు

శాలిగౌరారం, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): శాలిగౌరారం మండలంలో పగలు, రాత్రి తేడా లేకుండా నిరంతరాయంగా వీధిలైట్లు వెలుగుతున్నాయి. ఆన్‌ఆఫ్ సిస్టమ్ ఏర్పాటు చేయడంలో విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శాలిగౌరారం గ్రామంలో 1వ వార్డు, 3వ వార్డులో విద్యుత్ హై వోల్టేజీ అధికంగా ఉందని అక్కడి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి లైట్లకు ప్రత్యేక లైన్‌ను, ఆన్ ఆఫ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

3న బహిరంగ వేలం

నల్లగొండకల్చరల్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): చండూరు మండలం తుమ్మలపల్లి రామలింగేశ్వరస్వామి దేవస్థానం జాతర సందర్భంగా కొబ్బరికాయలు, లడ్డు, పులిహోర అమ్మకాలు నిర్వహించేందుకు ఈ నెల 3వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు ఆలయ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించినట్లు దేవదాయశాఖ ఏసీ కె.భాస్కర్, ఆలయ ఈవో అంబటి నాగిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొనే వారు ముందుగా డిపాజిట్లు చెల్లించి ఆలయ ప్రాంగణంలో అమ్మకాలు నిర్వహించేందుకు వేలంలో పాల్గొనాలని కోరారు. వివరాలకు 9959198949 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

గట్టుప్పల్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు నిరంతరం టీయూడబ్ల్యూజే -143 అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తుందని సంఘం జిల్లా అధ్యక్షుడు జయశంకర్‌గౌడ్ అన్నారు. గట్టుప్పల్ మండలకేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రతీ జర్నలిస్టుకు అక్రిడిటేషన్‌తో పాటు అన్ని సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం సంఘం కృషి చేస్తుందన్నారు. సమావేశంలో నూతన నియోజకవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షుడిగా బొడ్డు సతీష్‌గౌడ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కోడి రాములుతో పాటు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం రాష్ట్ర నాయకుడు అవ్వారి భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీకాంత్‌గౌడ్, జర్నలిస్టులు గాలయ్యగౌడ్, గురుపాదం, రామస్వామి, జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉండాలి



లచ్చిరాంను అభినందిస్తున్న ఎంఈవో

గట్టుప్పల్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉండాలని ఎంఈవో శ్రీ అమృతాదేవి అన్నారు. గట్టుప్పల్ జడ్పీ హైస్కూల్ కు చెందిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాం నేషనల్ జ్యూరీకి ఎంపికయ్యారు. ఈ నేపథ్యం లో శుక్రవారం ఆయన ఎంఈవోను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ దశాబ్దకాలం పాటు గట్టుప్పల్ మండలం తేరట్‌పల్లిలో పనిచేసి దాతల సహకారంతో పా ఠశాలను అభివృద్ధి చేయడం అభినందనీయమని అన్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడమే కాకుండా విద్యార్థులకు వినూత్న బోధన చేస్తూ రాష్ట్రస్థాయి పురస్కారం తీసుకోవడంతో పాటు ఇటీవల నేషన్ జ్యూరీకి ఎంపికై నేషనల్ బుక్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాలో శాశ్వత సభ్యత్వం పొందడం హర్షనీయమని అన్నారు.

పాఠశాలలను బలోపేతం చేయాలి



ఫర్నీచర్‌ను పాఠశాలకు అందజేస్తున్న యాదయ్యగౌడ్

నల్లగొండరూరల్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని ఎంఈవో కత్తుల అరుంధతి అన్నారు. జిల్లా కేంద్రంలోని కుమ్మరివాడలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు హెచ్‌ఎం చెనగాని యాదయ్యగౌడ్ రూ.40వేల విలువైన ఫర్నీచర్ బహూకరించారు. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈవో అరుంధతి సమక్షంలో ఫర్నీచర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ పాఠశాలకు ఫర్నీచర్ అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. పీఆర్‌టీ యూ ఉమ్మడినల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షుడు సుంకర భిక్షంగౌడ్, జేబీఎస్ అధ్యాయురాలు పద్మకుమారి, పీఆర్టీయూ నల్లగొండ అర్బన్ అధ్యక్ష, కార్యదర్శులు తీగల శంకరయ్య, వీరమల్ల శ్రీనివాస్‌గౌడ్, నవ్వాదమనేశ్వరరావు, వెంకటయ్య, జనగాం వెంకన్నగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శంకరయ్య, లింగయ్య, కృష్ణ, తిరుమలేష్, బద్రీనాథ్, అమ్జద్, రామరాజు, వెంకటరమణ, కళా, పుష్పలత, మమత పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

శాలిగౌరారం, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): శాలిగౌరారం మండలం శాలిలింగోటం గ్రామానికి చెందిన మాగి నాగరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శాలిగౌరారం జడ్పీ హైస్కూల్‌లో అతనితోపాటు చదువుకున్న పూర్వ విద్యార్థులు కలిసి మృతుడు నాగరాజు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను, కుమార్తె నవీనను పరామర్శించారు. రూ.50వేల నగదును అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో దీటి కుమార్, ఇప్పలపెల్లి యాదగిరి, కొండ సతీష్, పడాల అయోధ్య, తాందారి మల్లయ్య, గుండా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

మర్రిగూడ, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మర్రిగూడ మండలకేంద్రంలోని భవానీ రామలింగేశ్వరస్వామి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం భక్తులు రథోత్సవాన్ని నిర్వహించారు. పూజారి ఎల్లీశ్వర్మ రథోత్సవంలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో మొక్కుబడులు చెల్లించారు. మాజీ సర్పంచ్ నీలిమాచంద్రశేఖర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పానుగోటి విజయరామరావు, నల్ల యాదయ్య, కొలుకులపల్లి యాదయ్య, కట్కూరి వెంకటేష్, బాలయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రామలింగేశ్వరస్వామి ఆలయ ముఖద్వారం ప్రారంభం

రామలింగేశ్వరస్వామి ఆలయ ముఖద్వారాన్ని బాలల హక్కుల కమిషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పానుగోటి అంజన్‌రావు కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించారు. రామలింగేశ్వరస్వామి ముఖద్వారం రూ.4లక్షలు సొంత నిధులతో నిర్మించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పానుగోటి కిషన్‌రావు, పానుగోటి వెంకటేశ్వర్‌రావు, హైమావతి, అంజన్‌రావు, విజయరామరావు, శ్రీనివాస్, రామకృష్ణ పాల్గొన్నారు.

మేరు కులస్థుల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న మాడిశెట్టి రామస్వామి

నల్లగొండటౌన్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మేరు కులస్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు మాడిశెట్టి రామస్వామి, మాడిశెట్టి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. టైలర్స్ డే సందర్భంగా జిల్లా కేంద్రంలోని మేరు భవనంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మేరు కులస్థులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రెడీమేడ్ వచ్చిన తర్వాత మి షన్లకు పనిలేకుండా పోయిందని, ప్రస్తుతం చిరిగిన పాత దుస్తు లు కుట్టి జీవనం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభు త్వం నుంచి వచ్చే స్కూల్ యూనిఫాం కుట్టే పనిని మేరు కులస్థులకే ఇవ్వాలని ఆయన కోరారు. అనంతరం పలువురు సీనియర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రాంప్రసాద్, నాయకులు అడప నరసింహ, టంగుటూరు సుధాకర్, మునగాల శంకర్, పానుగంటి యాదగిరి, పానుగంటి కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో టైలర్లకు సన్మానం

నార్కట్‌పల్లి: ప్రపంచ టైలర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని నార్కట్‌పల్లి పట్టణంలోని టైలర్లను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెరిపోతుల భరత్‌గౌడ్ శుక్రవారం సన్మానించారు. అందమైన దుస్తులను కుడుతూ మనిషి హుందాను పెంచుతున్న టైలర్ల సేవలకు గుర్తింపుగా కేక్ కట్ చేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కొత్తకొండ మహేష్, సూరపల్లి నరేందర్, రేణుకుంట్ల నవీన్, రమేష్, శ్రీనివాస్, మల్లేశ్, ఆదిమూలం శ్రీను, వీరబాబు, కొత్తకొండ నరేష్, బోనగిరి శంకర్, వెంపటి వేణు, బోనగిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లిలో టైలర్లను సన్మానిస్తున్న జెరిపోతుల భరత్‌గౌడ్

ఆకట్టుకున్న సైన్స్ ప్రయోగాలు

- పాఠశాలల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



శ్రీ చైతన్య స్కూల్‌లో వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ పట్టణంలో దేవరకొండ రోడ్డు సాగర్ ఎక్స్‌రోడ్డులో గల శ్రీ చైతన్య హైస్కూల్‌లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు తమ తమ అభిరుచుల మేరకు వివిధ రకాల ప్రయోగాలు నిర్వహించి తమ పరికరాల ఆవశ్యకత, వినియోగాన్ని చక్కగా ప్రదర్శించి శాస్త్రీయ, వైజ్ఞానిక దృక్పథాన్ని అలవర్చుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు సీహెచ్ యాదయ్య, యాస శ్రీనివాసరెడ్డి, గడ్డం త్రిమూర్తి, కె.నాగేశ్వరరావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఓక్‌ట్రీ పాఠశాలలో....

నేషనల్ సైన్స్ డే పురస్కరించుకొని ఓక్‌ట్రీ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించారు. ప్రదర్శనలో విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. పాఠశాల చైర్మన్ శ్రీ గింజల నరేందర్‌రెడ్డి ప్రదర్శనను తిలకించి పదర్శనలో పాల్గొన్న విద్యార్థులను సహకారమందించిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గడ్డం మంగారెడ్డి, హెచ్‌ఎం, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



ఓక్‌ట్రీ పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

గుడి స్వాధీనానికి గ్రామస్థుల నిర్ణయం

- గ్రామస్థులతో గుడి నిర్వహణ కుటుంబీకుల వాగ్వాదం
- సర్వే చేసి నివేదిక ఇస్తానన్న తహసీల్దార్

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ఓ కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గుడిని స్వాధీనం చేసుకుని అభివృద్ధి చేయాలని గ్రామస్థులు మూకుమ్మడిగా నిర్ణయించారు. ఆ ప్రయత్నాన్ని శుక్రవారం మొదలుపెట్టగా గుడి నిర్వహిస్తున్న కుటుంబ సభ్యులు తీవ్ర అభ్యంతరం చెప్పడంతో ఇరువురి మధ్య వాగ్వాదం జరిగి వివాదాస్పదమైంది. గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు తహసీల్దార్ ఎల్.వెంకటేశ్వర్‌రావు గుడి స్థలాన్ని సందర్శించి సర్వే చేసి నివేదిక ఇస్తానని చెప్పడంతో ప్రస్తుతానికి సమస్య సద్దుమణిగింది. మండలంలోని మాధవఎడవల్లి గ్రామ శివారులో సుమారు 15 సంవత్సరాల క్రితం రోడ్డు పక్కనే ఓ పుట్ట వెలిసింది. రేణుకా ఎల్లమ్మ తల్లి కొలువైందని విశ్వసించిన భక్తులు ఆ పుట్టకు పూజలు చేయడం ప్రారంభించారు. గుడి పక్కనే వ్యవసాయ భూమి ఉన్న బక్కతట్ల యాదయ్య కుటుంబం పలువురు భక్తుల సహకారం, అందించిన విరాళాలతో పుట్టపై రేకులు, ఇతర సౌకర్యాలు కల్పించింది. భక్తుల రాక పెరగడంతో గుడిని అభివృద్ధి చేయాలని గ్రామస్థులు సంకల్పించారు. ఈ నేపథ్యంలో గ్రామస్థులంతా గురువారం చర్చించి, శుక్రవారం ఉదయం గుడి వద్దకు మాజీ సర్పంచ్ నరేందర్‌రెడ్డి, లారీ అసోసియేషన్ అధ్యక్షుడు యుగేంధర్‌రెడ్డితో పాటు మరికొందరు ముఖ్యులు వెళ్లి సమావేశమయ్యారు. విషయం తెలిసిన బక్కతట్ల యాదయ్య కుటుంబ సభ్యులు అభ్యంతరం చెప్పారు. ఏళ్లుగా తమ ఆధీనంలోని గుడిని గ్రామానికి అప్పగించేలేదని తేల్చిచెప్పారు. దీంతో వాగ్వాదం జరిగింది. తహసీల్దార్ ఎల్.వెంకటేశ్వర్‌రావు గుడి వద్దకు వచ్చి గ్రామస్థులు, గుడి నిర్వాహకులతో మాట్లాడి సర్వేచేసి నివేదిక ఇస్తానని చెప్పడంతో సమస్య తాత్కాలికంగా సద్దుమణిగింది.



ఎం.ఎడవల్లిలోని రేణుకా ఎల్లమ్మ దేవాలయం

ఒకరోజు ఉపాధ్యాయులుగా విద్యార్థులు

చిట్యాలరూరల్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): చిట్యాల మండలం పెద్దకాపర్తిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులు శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారుల పాత్రలను పోషించారు. ఉదయం పాఠశాలలో ప్రార్థన చేయించాక ఒకరోజు ఉపాధ్యాయులు తరగతి గదుల్లో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. వారు చేసే బోధనలను పాఠశాల ఉపాధ్యాయులు వారి బోధనలను ఉపాధ్యాయులు పర్యవేక్షించారు. పాఠశాలల ఉపాధ్యాయులు వారిని అభినందించారు. అనంతరం అందరూ కలిసి ఒక ఫొటో దిగారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి



ఖుదాభక్షపల్లి గ్రామంలో బోర్ల వద్ద నీటిని పరిశీలిస్తున్న అధికారులు

మర్రిగూడ, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ప్రజలు నీటిని పొదుపుగా వాడుకొని నీటి ఎద్దడిని నివారించాలని మిషన్ భగీరథ క్వాలిటీ కంట్రోల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యాదయ్య అన్నారు. మండలంలోని ఖుదాభక్షపల్లి గ్రామంలో శుక్రవారం మిషన్ భగీరథ నీటి సరఫరాను ఆయన పరిశీలించి మాట్లాడారు. నీరు వృథా కాకుండా ప్రజలు నల్ల కుళాయిలను బంద్ చేసి వాటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. నీటి సరఫరాలో అంతరాయం కలిగితే అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అంతకు ముందు గ్రామపంచాయతీలో నీటి సరఫరా రికార్డులను పరిశీలించారు. వారి వెంట ఏఈఈ నాగార్జున, వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి యూసుఫ్ ఉన్నారు.

గోపాలమిత్రల సమస్యలను పరిష్కరించాలి



డాక్టర్ రమేష్‌ను సన్మానిస్తున్న గోపాలమిత్ర సంఘం నాయకులు

నల్లగొండరూరల్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): గోపాలమిత్రల సమస్యలను పరిష్కరించాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు నన్నెబోయిన సత్యనారాయణయాదవ్ కోరారు. జిల్లా నూతన పశుసంవర్థక శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రమేష్‌ను గోపాలమిత్ర సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ గోపాలమిత్ర సెంటర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అయన్ను కలిసిన వారిలో సంఘం జిల్లా అధ్యక్షుడు యల్లంల శంభులింగంయాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు జెరిపోతుల యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పెర నాగయ్య తదితరులు ఉన్నారు.

టీపీసీసీ ఇన్‌చార్జిని కలిసిన కైలాష్‌నేత

మునుగోడు, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): మునుగోడుకు చెందిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ పున్న కైలాష్‌నేత ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌ను శుక్రవారం కలిశారు. హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమెకు కైలాష్‌నేత ఘనంగా స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా సదాలక్ష్మి

నల్లగొండటౌన్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా చింతపల్లి సదాలక్ష్మి నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు, జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చింతపల్లి సదాలక్ష్మి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటిరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు.


డ్రైవర్ వెంకటయ్య సేవలు మరువలేనివి : కలెక్టర్



వెంకటయ్య దంపతులను సన్మానిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్లగొండ, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): సుదీర్ఘ కాలం డ్రైవర్‌గా సేవలు అందించి పదవీ విరమణ పొందిన డ్రైవర్ వెంకటయ్య సేవలు మరువలేనివని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. కలెక్టర్ కారు డ్రైవర్‌గా పనిచేసి శుక్రవారం పదవీ విరమణ చేసిన వెంకటయ్య పదవీ విరమణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతీ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని పేర్కొన్నారు. వెంకటయ్య కుటుంబం జీవితాంతం ఆయుఆరోగ్యాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, గృహనిర్మాణశాఖ పీడీ రాజ్‌కుమార్, సీపీవో వెంకటేశ్వర్లు, ఏవో మోతీలాల్, కలెక్టర్ సీసీ ప్రసాద్‌రాజ్, డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పంతులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
నల్లగొండ
5
శనివారం 1 మార్చి 2025



హెల్ప్‌లైన్ నంబర్లు
దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980
నల్లగొండ : 18004251442
యాదాద్రి : 1800 425 7106
సూర్యాపేట : 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 60

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.110	170	190
సూర్యాపేట	రూ.125	170	200
నల్లగొండ	రూ.125	195	210

ఉష్ణోగ్రత గరిష్ఠం 33.0 । కనిష్ఠం 20.0






నమో నారసింహా

- నేటినుంచి లక్ష్మీనారసింహుడి బ్రహ్మోత్సవాలు
- 8న లక్ష్మీనరసింహుల కల్యాణం.. 9న దివ్య విమాన రథోత్సవం
- శాస్త్రోక్తంగా తిరుకల్యాణోత్సవాలు

శ్రీకర.. శుభకర.. ప్రణవ స్వరూప లక్ష్మీనరసింహా.. అంటూ నేటినుంచి యాదగిరీశుడి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. విశ్వశాంతి, లోక కల్యాణం కోసం బ్రహ్మాది దేవతలు ఆహుతులుగా పాంచరాత్రగమ శాస్త్రరీతిలో నేటినుంచి 11వ తేదీ వరకు వైభవంగా వార్షికోత్సవాలు నిర్వహించనున్నారు. యాదగిరి లక్ష్మీనృసింహుడి క్షేత్రం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. రంగురంగుల విద్యుద్దీప కాంతులతో ఆలయం దేదీప్యమానంగా వెలుగులీనుతోంది. నృసింహుడి ప్రధాన ఆలయంలోపలి భాగంలో వివిధ పూలమాలలతో ముస్తాబు చేస్తున్నారు.

- (ఆంధ్రజ్యోతి-యాదాద్రి)

•7లో..



ఉపాధ్యాయుల తీర్పుపై ఉత్కంఠ



పోటాపోటీగా సాగిన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక ఫలితంపై సర్వత్రా ఉత్కంఠ కొనసాగుతోంది. భారీగా పోలింగ్ నమోదవడం, ప్రధాన అభ్యర్థుల నడుమ హోరాహోరీగా పోరు సాగడంతో ఉపాధ్యాయులు ఎవరికి పట్టంకట్టారనే అంశం ఆసక్తికరంగా మారింది. బహుముఖ పోటీ సాగిందనే ప్రచారంతో మొదటి ప్రాధాన్య ఓట్లలో కోటా ఓటు ఎవరికీ దక్కకపోవచ్చని, ద్వితీయ ప్రాధాన్య ఓట్లే విజేతను నిర్ణయిస్తాయని ఉపాధ్యాయవర్గాల్లో చర్చ నడుస్తోంది.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి నల్లగొండ)

- ద్వితీయ ప్రాధాన్య ఓట్లే కీలకం
- పంపిణీ డబ్బుపై ఆరా తీయిస్తోన్న అభ్యర్థులు
- అభ్యర్థుల్లో సడలని విశ్వాసం
- ఈనెల 3న కౌంటింగ్‌కు సన్నాహాలు

ఉపాధ్యాయవర్గాల అంచనాలతో పాటు, ఎగ్జిట్‌పోల్స్ పేరుతో సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతున్న అంచనాలతో అభ్యర్థులు,వారి కోసం పనిచేసిన సంఘాల నాయకులు ఓట్లలెక్కల్లో మునిగారు.మరోవైపున ఈనెల3వ తేదీన కౌంటింగ్ కోసం నల్లగొండలోని స్టేట్‌వేర్‌హౌస్ గోదాములవద్ద అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ద్వితీయ ప్రాధాన్య ఓట్లే కీలకం

హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికలో ద్వితీయ ప్రాధాన్య ఓట్లే విజేతని నిర్ణయిస్తాయని ఉపాధ్యాయవర్గాల అంచనా. సిట్టింగ్ ఎమ్మెల్సీ యూటీఎఫ్‌టీఎస్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి, పీఆర్‌టీయూ అభ్యర్థి పింగళి శ్రీపాల్‌రెడ్డి, బీసీ, బహుజనవాదంతో పోటీచేసిన మాజీ ఎమ్మెల్సీ పూలరవీందర్, టీపీఆర్‌టీయూ మద్దతుతో పోటీలో ఉన్న పీసీసీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థి పులి...

- మిగతా 7వ పేజీలో...

శ్రీరాంసాగర్ రెండో దశ ఆయకట్టుకు గోదావరి జలాలు అరకొరగా విడుదల కావడంతో యాసంగిలో సాగు చేసిన పొలాలు ఎండిపోతున్నాయి. ప్రాజెక్టుల్లో నీరు సమృద్ధిగా ఉందని భావించి పంటలు సాగు చేసిన రైతులకు నిరాశే మిగిలింది. వేల రూపాయాలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తే సాగునీరు రాక పంటలు ఎండిపోయి రైతులు బోరుమంటున్నారు. కొంతమంది రైతులు చేసేది లేక ఎండిన చేలల్లో పశువులను మేపుతున్నారు.

- (ఆంధ్రజ్యోతి, సూర్యాపేట (కలెక్టరేట్)



పెన్‌పహాడ్ మండలం చినగారకుంటతండాలో ఎండిన పొలంలో రైతులతో కలిసి ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

గోదారమ్మ చివరికి చేరదాయె!



- ఎస్సారెస్పీ ఆయకట్టు కింద ఎండుతున్న పొలాలు
- సరిపడా నీటిని విడుదల చేయని ప్రభుత్వం
- పెట్టుబడి పెట్టి బోరుమంటున్న రైతులు

ఎస్సారెస్పీ రెండో దశ ఆయకట్టు కింద సూర్యాపేట జిల్లాలో 2.20లక్షల ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయి. ఆయకట్టు కింద ఉన్న భూములకు నీరందించేందుకు 69,70,71 డీబీఎం(డిస్ట్రిబ్యూటరీ మేజర్లు)లను ఏర్పాటు చేశారు. అందులో డీబీఎం-69 కింద తిరుమలగిరి, తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్ మండలాల పరిధిలో 27 కిలోమీటర్ల మేర కాల్వ విస్తరించి ఉంది. ఈ డీబీఎం కింద సుమారు 60వేలకు పైగా ఎకరాల ఆయకట్టు ఉంది. డీబీఎం-70 నాగారం, తిరుమలగిరి మండలాల పరిధిలో 9కిలోమీటర్ల మేరకాల్వ, సుమారు 7వేలఎకరాల ఆయకట్టు ఉంది. డీబీఎం-71 పరిధిలో తిరుమలగిరి, అర్వపల్లి, నాగారం, సూర్యాపేట, పెన్‌పహాడ్, ఆత్మకూర్(ఎస్), మునగాల, నడిగూడెం, మోతె మండలాల్లో సుమారు 70 కిలోమీటర్ల మేర కాల్వ విస్తరించి ఉంది. ఈ డీబీఎం కింద అత్యధికంగా 1.50లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది.

ఆయకట్టుకు సరిపడా అందని నీరు

శ్రీరాంసాగర్ రెండో దశ ఆయకట్టు కింద ఉన్న భూములకు సరిపడా నీటిని విడుదల చేయడం లేదు. వారబందీ విధానంలో నీటిని విడుదల చేస్తున్నా అవి చివరి ఆయకట్టు వరకు చేరడం లేదు.విడుదలవుతున్న నీరు కేవలం ప్రధాన కాల్వల్లో మాత్రమే ప్రవహిస్తోంది. ఉపకాల్వల్లో నీరు ప్రవహించే పరిస్థితి లేదు. డీబీఎం-69 కింద 28 ఉపకాల్వలు, డీబీఎం-70 కింద 11 ఉప కాల్వలు, డీబీఎం-71 కింద 75 ఉప కాల్వలు ఉన్నాయి. ప్రస్తుతం వస్తున్న గోదావరి జలాలు ఎక్కడా ఉప కాల్వల్లోకి వెళ్లడం లేదు.దీన్ని దృష్టిలో పెట్టుకుని చాలా మంది రైతులు సాగు చేయలేదు. అయితే కేవలం ఆయకట్టు కింద 60వేల ఎకరాల్లోనే పంటలు సాగయ్యాయి.గతంలో రోజుకు 1800 నుంచి 2వేల క్యూసెక్కుల వరకు నీటిని విడుదల చేసేవారు. దీంతో మూడు, నాలుగు రోజుల్లోనే చివరి ఆయకట్టు వరకు నీరు చేరేది. ఆ ప్రాం త చెరువులు, కుంటల్లోకి నీరు చేరి జల కళను సంతరించుకునేవి. ఇప్పుడు చెరువులు, కుంటలు నీళ్ల లేక ఎండి దర్శనమిస్తున్నాయి. ప్రస్తుతం అధికారులు 1400 క్యూసెక్కులకు మించి నీటిని విడుద ల చేయడం లేదు. దీంతో ఏ డీబీఎంలోనూ చివరి ఆయకట్టుకు సాగునీరు వెళ్లడం లేదు. గోదావరి జలాలు విడుదల చేసి రెండు నెలలు అవుతున్నా నేటికి డీబీఎం-71 పరిధిలోని పెన్‌పహాడ్, మో తె, నడిగూడెం, మునగాల మండలాల చివరి భూములకు నీరు చేరలేదు. అంతేగాక డీబీఎం-71కు పైన ఉన్న సూర్యాపేట, ఆత్మకూర్(ఎస్), అర్వపల్లి మండలాల పరిధిలో కూడా పొలాలు ఎండిపోతున్నాయి.

మరమ్మతులకు నోచని ఉపకాల్వలు

శ్రీరాంసాగర్ రెండోదశ ఉపకాల్వలు 20 ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోవడంలేదు. ఉపకాల్వలు పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్నాయి. కాల్వలు పటిష్ఠతను కోల్పోయి అధ్వాన్నంగా మారాయి. తొమ్మిదేళ్ల క్రితం పునర్జీవం పథకం కింద రూ.300కోట్లతో అప్పటి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. అయితే పునరుద్ధరణ పనులు నీటిమీది రాతల్లాగే మిగిలాయి. నేటికీ నిధులు మంజూరు కాలేదు. అర్వపల్లి మండలంలో ఉపకాల్వలు ఎల్-8, ఎల్-16 వరకు ఉపకాల్వలు కంపచెట్లు, మట్టితో పూడిపోయాయి.

ఆయకట్టుపై పట్టింపేదీ?

శ్రీరాంసాగర్ ఆయకట్టుపై ప్రభుత్వానికి...

- మిగతా 7వ పేజీలో...

ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పాల్గొన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు. పరీక్షల నిర్వహణకు తీసుకున్న చర్యలేంటో కలెక్టర్, ఎస్పీని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను సమీక్షించి సాధ్యమైనంతవరకు దరఖాస్తులను పరిష్కరించాలని,మార్చి 31 లోగా క్రమబద్ధీకరించుకున్న వారికి 25శాతం రిబేట్ ఇస్తున్న విషయంపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్ పరీక్షలు నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు. మార్చి 5 నుంచి 25వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్ పరీక్షలకు జిల్లా లో 28,722 మంది హాజరుకానున్నారని, అందుకు జిల్లా వ్యాప్తంగా 57 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షల నిర్వహణపై ఈనెల 24న సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించినట్లు వివరించారు. ఎస్పీ శరత్‌చంద్ర పవార్ మాట్లాడుతూ ప్రశ్నపత్రాల భద్రతకు గార్డులను ఏర్పాటు చేశామని, అన్ని పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి నాయక్ పాల్గొన్నారు.

తాగునీరు, విద్యుత్ సమస్య తలెత్తకుండా చూడాలి

వేసవిలో జిల్లాలో తాగునీరు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శుక్రవారం రాత్రి అధికారులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు. సమస్యాత్మక గ్రామాలను, మున్సిపాటీలోని వార్డులను గుర్తించి నివేదికలు అందించాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. మార్చి 30 వరకు నిర్దేశించిన ఆయకట్టుకు సాగు నీటిని ఇచ్చేలా ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అక్కెనపల్లి పీహెచ్‌సీని తనిఖీ చేసిన కలెక్టర్

(ఆంధ్రజ్యోతి, నార్కట్‌పల్లి): మండలంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం పర్యటించి పీహెచ్‌సీ, బాలిక గురుకులాన్ని తనిఖీలు చేశారు. తొలుత అక్కెనపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి మెడికల్ ఆఫీసర్ వరూధిని ముందస్తు సమాచారం లేకుండా విధులకు గైర్హాజరవడంపై షోకాజ్ నోటీస్ జారీ చేశారు. పీహెచ్‌సీలో అందుతున్న సేవలపై ఆరా తీసి మెరుగైన సేవలందించాలని సూచించారు. ఔషధాల నిల్వ రిజిష్టర్‌ను తనిఖీ చేశారు. సమస్యాత్మక కేసులు వస్తే నల్లగొండ జనరల్ ఆసుపత్రికి పంపించాలని సూచించారు.

అనంతరం చిన్ననారాయణపురంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల (కట్టంగూర్)ను తనిఖీ చేశారు. వంటగది, స్టోర్ రూంలను పరిశీలించారు. వంటగది అపరిశుభ్రంగా ఉండటంపై వైస్ ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ఇదే పరిస్థితి కనబడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి తరగతు ల వారీగా విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు చాక్లెట్లు అందజేసి ఉత్సాహపరిచారు. రెసిడెన్షియల్ కళాశాలకు నూతన భవనాన్ని మం జూరు చేయాలని కలెక్టర్ దృష్టికి గురుకుల కళాశాల సిబ్బంది తీసుకురాగా, పరిశీలిస్తామని చెప్పారు. కలెక్టర్ వెంట నార్కట్‌పల్లి తహసీల్దార్ ఎల్.వెంకటేశ్వర్‌రావు ఉన్నారు.

శాస్త్రీయబద్ధంగా ఇంటింటి సర్వే

రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు సురేందర్



సమావేశంలో మాట్లాడుతున్న సురేందర్

మిర్యాలగూడ టౌన్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఇంటింటి సర్వే శాస్త్రీయబద్ధంగా జరిగిందని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు తిరుమలగిరి సురేందర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ అంశాలను సేకరిస్తూ సాగిన సర్వేకు ప్రజలందరూ సహకరించారన్నారు. తొలి విడతలో 56 రోజులు పాటు సర్వే నిర్వహించామన్నారు. ప్రజల కోరిక మేరకు ప్రభుత్వం మలి విడత మరో వారం రోజుల పాటు నిర్వహించిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయడంతో పాటు సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ఈ సర్వే దోహదపడుతుందన్నారు. మునిసిపల్, రెవెన్యూతో పాటు అన్ని శాఖలకు ఉపయోగడేలా ప్రశ్నావళితో సర్వే నిర్వహించడం గొప్ప విషయమన్నారు. సర్వేతో ప్రభుత్వ ప్రతిష్ఠ మరింత పెరిగిందన్నారు. సమష్టి కృషితో సర్వే విజయవంతమైందన్నారు. సమావేశంలో మునిసిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, తహసీల్దార్ హరిబాబు, ఎంపీడీవో శేషగిరిశర్మ, బీసీ కమిషన్ అధికారి ఆజాఅలీనిజాం, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ఎస్పీ శరత్‌చంద్ర పవార్



నల్లగొండ, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): క్రెడిట్ కార్డు పరిమితిని పెంచుతామంటూ కాల్ చేసే సైబర్ మోసగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. క్రెడిట్ కార్డు పరిమితిని పెంచేందుకు ఫోన్ కాల్, ఎస్ఎంఎస్ వస్తుంటాయని, ఆఫర్ చెబుతూ బ్యాంక్ ఉద్యోగిగా నటిస్తూ మాట్లాడి సీవీవీ, ఓటీపీ, ఇతర వివరాలు తెలుసుకుంటారన్నారు. క్రెడిట్‌కార్డుకు సంబంధించిన సున్నితమైన డాటాను తీసుకొని కార్డులో ఉన్న లిమిట్‌ను ఖాళీ చేస్తారన్నారు. అటువంటి కాల్స్ వస్తే నమ్మవద్దని, ముఖ్యంగా కార్డు, సీవీవీ నంబర్, ఓటీపీ నెంబర్ ఎవ్వరికీ చెప్పవద్దన్నారు. ఇలాంటి సంఘటనలు జరిగిన వెంటనే www.cbercrime.gov.in పోర్టల్‌లో గానీ 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు గానీ కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు.

చెర్వుగట్టుపై ఘనంగా లక్ష పుష్పార్చన

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంపై శుక్రవారం లక్ష పుష్పార్చన మహోత్సవం ఘనంగా సాగింది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రద్దీ దృష్ట్యా వాహనాలను ఘాట్‌రోడ్‌పైకి అనుమతించలేదు. గర్భాలయం నుంచి మంగళవాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ శివపార్వతుల ఉత్సవ మూర్తులను మహామండపానికి చేర్చారు. ఆలయ ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, సహార్చకులు సతీశ్ శర్మ, సురేశశర్మ, శ్రీకాంత్‌శర్మ పూజాధికాలు నిర్వహించి ఉత్సవ మూర్తుల ను పుష్పాలతో అభిషేకించారు. స్వామి పాదాల చెంత పూజలు అం దుకున్న పుష్పాలను తీసుకునేందుకు భక్తులు పోటీపడ్డారు. స్వామి వారి పుష్కరిణిలో స్నానమాచరించి భక్తులు పార్వతీ జడల రామలింగేశ్వరునితో పాటు గుట్టపైన ఉన్న ఉపాలయాలు, గుట్ట కింద ఉన్న పార్వతీ అమ్మ వారిని దర్శించుకున్నారు. వేడుకల్లో దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.



మహామండపంలో ఉత్సవమూర్తులకు పుష్పార్చన చేస్తున్న అర్చక స్వాములు

బాలలకు హక్కులపై అవగాహన కల్పించాలి

రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు పొనుగోటి అంజన్‌రావు

మర్రిగూడ, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): బాలలకు వారి హక్కులపై అవగాహన కల్పించాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు పొనుగోటి అంజన్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని దామెరభీమనపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పదో తరగతి పరీక్షలు ప్రారంభకానున్నందున విద్యార్థులు ఇష్టంతో చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలలో చిన్నారులు ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిట్స్‌ను ఆయన తిలకించి అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమశాఖ పీడీ కృష్ణవేణి, సక్కుబాయి, ఎంఈవో బిట్టు శ్రీను, ప్రధానోపాధ్యాయుడు లచ్చిరాం, యశోద, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు వీరభద్రస్వామి ఆలయంలో రథోత్సవం

దేవరకొండ, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని కమలాపూర్ భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో శనివారం తెల్లవారుజామున 5.30గంటలకు రథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయకమిటీ నిర్వాహకులు, ప్రధాన అర్చకుడు మార్పాల శ్రీనివాస్ శర్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరభద్రస్వామి అలంకరణ, పంచామృతాలతో అభిషేకం, రథోత్సవం కన్నుల పండువగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

దామరచర్ల, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని తిమ్మాపురం, తాళ్లవీరప్పగూడెం సబ్‌స్టేషన్ల పరిధిలోగల అన్ని గ్రామాలకు ఉదయం 10నుంచి 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ అబ్దుల్ హబీబ్ శుక్రవారం తెలిపారు. అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు. అడవిదేవులపల్లి ఫీడర్ కింద లైన్ వర్క్ చేస్తున్నందున అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు.

సృజనాత్మకత వెలికితీసేందుకే టాలెంట్ టెస్ట్‌లు



టాలెంట్‌టెస్ట్ కరపత్రాలను విడుదల చేస్తున్న వెంకటేష్ , విద్యార్థులు

దేవరకొండ, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): విద్యార్థులతో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకే టాలెంట్ టెస్ట్‌లు నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగె వెంకటేష్ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మార్చి 2న 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించనున్న జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ కరపత్రాలను శుక్రవారం దేవరకొండలో ఆయన విడుదలచేసి మాట్లాడారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చరణ్, రాజేష్, శ్రీకాంత్, గణేష్, మనోజ్, సుందర్ పాల్గొన్నారు.

'పూల రవీందర్ గెలుపు ఖాయం'

మిర్యాలగూడ, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి):ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్ గెలుపు ఖాయమని బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేశ్ ధీమా వ్యక్తం చేశారు. మిర్యాలగూడలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో పూల రవీందర్ ఉపాధ్యాయుల సమస్యలు అనేకం పరిష్కరించారని అదే నమ్మకంతో తిరిగి గురువారం జరిగిన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని వర్గాల ఉపాధ్యాయులు అనేక మంది ఆయనకు ఓట్లు వేశారని అన్నారు. అన్ని ఉపాధ్యాయ సంఘాలు కనీస సామాజిక న్యాయం పాటించని కారణంగా సంఘాలకు అతీతంగా రవీందర్‌కు ఓట్లు వేశారని అన్నారు. బహుజన సంఘాల పిలుపు మేరకు ఓట్లు వేసిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లమేకల వెంకయ్య, రాష్ట్ర నాయకులు పసుల కాశియాదవ్, ఐతగోని జానయ్యగౌడ్, గొబ్బూరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వస్కుల మట్టయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీల అమలుకు కావాల్సిన నిధులను బడ్జెట్ సమావేశాల్లో మంజూరు చేయాలన్నారు. విద్య, వైద్యం, మహిళ, యువజన, సంక్షేమ రంగాలకు 40 శాతం నిధులు కేటాయించాలన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణను ప్రకటించి ఢిల్లీకి అఖిలపక్ష నేతల బృందాన్ని తీసుకవెళ్లి కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, సహాయకార్యదర్శి పోతుగంటి కాశీ పాల్గొన్నారు.

తపాలాశాఖ బీమాను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): తపాలాశాఖ, రిలయన్స్ సంస్థ సంయుక్తంగా ప్రవేశపెట్టిన ప్రమాదబీమా పాలసీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డివిజన్ సూపరింటెండెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు కోరారు. మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన పాలసీ సేకరణ శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. పాలసీదారుడు సంవత్సరానికి రూ.550 చెల్లిస్తే రూ. 10 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందని చెప్పారు. శాశ్వత అంగవైకల్యం లేదా, ప్రమాదవశా త్తు మరణం సంభవిస్తే రూ.10 లక్షలు చెల్లిస్తారని అన్నారు. అనారోగ్యానికి గురైతే రూ. లక్ష వరకు నగదు రహిత చికిత్స పొందవచ్చునని అన్నారు. పట్టణంలోని జ్యోతిహాస్పిటల్, శ్రీనివాస మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, శ్రీసాయి శిరీష హాస్పిటల్స్‌తో ఒప్పందం కుదిరినట్లు చెప్పారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ రాజనర్సాగౌడ్, పోస్ట్‌మాస్టర్ ప్రతాప్‌సింగ్, ఇతర పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

హన్యానాయక్‌కు అంతర్జాతీయ అవార్డు



మిర్యాలగూడ టౌన్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): మిర్యాలగూడ పట్టణానికి చెందిన సోషల్ వర్కర్, ఫెయిత్ బంజారా ఆశ్రమ నిర్వాహకుడు దీరావత్ హన్యా నాయక్ అంతర్జాతీయ అవార్డు అందుకున్నారు. విద్యా, సామాజిక సేవల్లో తనదైన పాత్ర పోషిస్తున్న హన్యానాయక్ సేవలను గుర్తించిన యూఏఈకి చెందిన జీనిసిఫ్ ఉల్‌తియా సంస్థ ఈ అవార్డును అందజేసింది. ఈ సందర్భంగా విలేకరులతో మా ట్లాడుతూ ఈ నెల 24న దుబాయ్‌లో ఐకాన్ అంతర్జాతీయ అవార్డు అందుకున్నట్లు తెలిపారు.

టైలరింగ్ కార్మికులకు ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి



హాలియాలో ర్యాలీ నిర్వహిస్తున్న టైలర్స్

హాలియా, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): టైలరింగ్ కార్మికులకు ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని టైలరింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆయిటిపాముల శ్రీనివాస్ అన్నారు. టైలర్స్ డేను శుక్రవారం హాలియాలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముందుగా కుట్టు మిషన్ సృష్టికర్త విలియం హావెల్స్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి మండల స్థాయిలో కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్లు నిర్వహించాలని, వృద్ధులకు పెన్షన్ అమలు చేయాలని, ఆరోగ్య బీమా కార్డులను అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతకు ముందు హాలియా ప్రధాన వీధుల వెంట ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు గడ్డం రమణయ్య, ఆదిముల ఆంజనేయులు, సలహాదారులు గడ్డం కృష్ణ, మునిని యాదగిరి, రాము, వి.టి. బ్రహ్మాచారి, శ్రీనివాస్‌చారి, చైతన్యనాయక్, గడ్డం శ్రీను, రాపోలు మంగయ్య, పున్న కృష్ణ పాల్గొన్నారు.

ఎస్సీ అమరుల కుటుంబాల్లో ఒకరికి ఎమ్మెల్సీ ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న శంకర్ మాదిగ

నాగార్జునసాగర్,ఫిబ్రవరి28(ఆంధ్రజ్యోతి):ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరుల కుటుంబాలల్లో ఒకరికి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించాలని మాదిగ హక్కుల దండోర రాష్ట్ర అధ్యక్షుడు కొంగరి శంకర్ మాదిగ అన్నారు. స్థానిక హిల్‌కాలనీ విజయవిహార్ అతిథి గృహంలో శుక్రవారం నిర్వహించిన మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణల ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి కోటి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు గడుస్తున్నప్పటికీ మంత్రివర్గంలో ఒక్క మాదిగకు కూడా చోటు కల్పించలేదన్నారు. మాదిగలను విస్మరించిన గత ప్రభుత్వానికి బుద్ధి చెప్పి కాంగ్రెస్‌కు మాదిగలు వెన్నుముకల నిలిచి పట్టం గట్టారన్నారు. మాదిగ విద్యార్థులకు విదేశీ విద్య కోసం అధిక నిధులుఫొటో 28 హెచ్ఎల్‌వై 7. సరస్వతి పూజ నిర్వహిస్తున్న దృశ్యం కేటాయించాలన్నారు. సమావేశంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సింహ మాదిగ, చింతల శ్యాం మాదిగ, స్వామాట్ ప్రకాష్ పాల్గొన్నారు.

నర్సరీల ఏర్పాటులో నిర్లక్ష్యం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం లక్ష్యం నీరుగారే పరిస్థితి దాపురించింది. జిల్లా, మండల స్థాయి అధి కారుల పర్యవేక్షణ లోపం, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది అలసత్వంతో ఈ పరిస్థితి నెలకొంది. గతేడాది అక్టోబర్‌లో పను లు ప్రారంభించాల్సి ఉండగా నేటికీ కొన్ని పంచాయతీల్లో పాలిథీన్ కవర్లలో మట్టి నింపే పనుల్లో నిమగ్నమయ్యారు.

(ఆంధ్రజ్యోతి -తిరుమలగిరి(సాగర్)

● అక్టోబరులోనే ప్రారంభం కావాల్సిన పనులు ● నేటికీ పాలిథీన్ బ్యాగ్‌ల్లో మట్టి నింపడంలో నిమగ్నం



తిరుమలగిరి (సాగర్):తిమ్మాయిపాలెంలోని నర్సరీలో నిర్లక్ష్యంగా బ్యాగ్‌లను వదిలేసిన సిబ్బంది

హరితహారంలో భాగంగా వివిధ గ్రామ పంచాయతీల్లో నర్సరీల్లో మొక్కల పెంపకానికి సంబంధించిన పనులు గతేడాది అక్టోబరులో ప్రారంభించాల్సినప్పటికీ కానీ తిరుమలగిరి(సాగర్) మండలంలో ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నది. ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్టోబర్‌లో నర్సరీలను ఏర్పాటు చేసే స్థలాన్ని బాగు చేసి చిన్న మొక్కలను పెంచడానికి వినియోగించే పాలిథిన్ బ్యాగ్‌లను సిద్ధం చేయాలి. అందులో శుద్ధమైన మట్టితోపాటు కంపోస్ట్ ఎరువును సరైన మోతాదులో కలిపి నాటిన విత్తనాలు, పెరిగిన చిన్న మొక్కలకు తెగుళ్ల సోకకుండా పాలిథీల్ పౌడర్‌ను సరైన మోతాదులో కలిపి పాలిథిన్ బ్యాగులను నింపాలి. అనంతరం వివిధ రకాల విత్తనాలను, అంటు మొక్కలను పాలిథిన్ బ్యాగుల్లో నాటాలి. విత్తనాలతో నింపిన బ్యాగ్ లను రోజుకు రెండు పూటలు వాటరింగ్ చేస్తూ ఉండాలి. నవంబర్ చివరి నాటికి నాటిన విత్తనాలు మొలకెత్తి చిన్న సైజులో మొక్కలు పెరుగుతాయి. ఈ విధంగా పాలిథిన్ బ్యాగ్‌ల్లో పెరిగిన మొక్కలతో కూడిన బెడ్ లను మార్చడంతోపాటు పెరిగిన కలుపు మొక్కలను వేరు చేసే ప్రక్రియను నిరంతరం చేయాల్సి ఉంటుంది. అలాగే బ్యాగుల్లో పెరిగిన మొక్కలను ఎండదాటికి కాపాడేందుకు వీలుగా అన్ని నర్సరీల్లో షేడ్ నెట్లను ఏర్పాటు చేయాలి. ఈ విధంగా పంచాయతీ కార్యదర్శి, ఉపాధిహామీ పథకం సిబ్బంది, వన సంరక్షకుడి నేపథ్యంలో మొక్కల పెరుగదలను నిరంతరం పర్యవేక్షిస్తూ జూన్ వరకు నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు పెరిగే విధంగా తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

8 పంచాయతీల్లో నే విత్తే ప్రక్రియ పూర్తి

కొన్ని గ్రామపంచాయతీల్లో నేటికీ ఆ పనులు ప్రారంభానికే నోచుకోకపోవడం గమనార్హం. సుమారు 8 గ్రామ పంచాయతీల్లో మాత్రమే విత్తనాలను పాలిథిన్ బ్యాగుల్లో విత్తే ప్రక్రియ పూర్తయింది. చాలాచోట్ల, మట్టిని జల్లెడ సరిగా పట్టకుండానే, కంపోస్ట్ ఎరువు, శుద్ధిచేసిన నాణ్యమైన విత్తనాలను సేకరించకుండా ఇష్టారీతిన, మొక్కుబడిగా నర్సరీకి సంబంధించిన పనులను చేస్తున్నారు. ఇప్పటికే ఎండలు ముదరడంతో ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లోని నర్సరీల్లో నాటుతున్న బ్యాగుల్లో జెర్మినేషన్ కనిష్ట స్థాయిలో ఉంటుందని దీని వల్ల జూన్ నాటికి మొక్కలను సిద్ధం చేయలేని పరిస్థితి నెలకొంటుంది.

మట్టి దొరకకపోవడం వల్ల ఆలస్యమైంది

మండలంలో మట్టి లభ్యం కాకపోవడం వల్లనే నర్సరీల్లో పనులు ఆలస్యమయ్యాయి. కొద్ది రోజులుగా అన్ని గ్రామపంచాయతీల్లోని నర్సరీల్లో పాలిథిన్ బ్యాగుల్లో మట్టిని నింపే, విత్తనాలు నాటే పనులను ప్రారంభించాం.

మల్లేశ్వర్, ఎంపీడీవో, తిరుమలగిరి(సాగర్)

నర్సరీ బిల్లులు వచ్చేదెప్పుడో!

● అప్పుల పాలవుతున్నామంటున్న మహిళా సంఘాలు

నాగార్జునసాగర్ : హరితాహారంతో భాగంగా మహిళలకు చేయూతనిస్తూ వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో మునిసిపాలిటీల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో మొక్కలు పెంచే బాధ్యత మహిళా సంఘాలకు అప్పగించింది. ఇందుకు ఒక్కో మొ క్కకు రూ.10 చొప్పున చెల్లిస్తున్నది. నందికొండ మునిసిపాలిటీలో 2022-23 లో విజయలక్ష్మి సమభావన సంఘానికి రూ. 4.79 లక్షలు కేటాయించి 47 వేల మొక్క పెంచాలని లక్ష్యం గా పెట్టింది, 2023- 24లో ప్రగతి లక్ష్మీ సమభావన సంఘానికి రూ.4 లక్షలు కేటాయించి 40 వేల మొక్కలు పెంచాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో సదరు మహిళా సంఘాల మహిళలు అప్పులు తెచ్చి మరి మొక్కలు పెంచి మునిసిపాలిటీకి అప్పగించారు. ఆ మొక్కలను మునిసిపల్ అధికారులు ఇంటికి ఆరు మొక్కల చొప్పున పంచారు. కానీ నేటి వరకు ట్రెజరరీ నుంచి తమ ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని మహిళా సంఘాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతున్నాయని వాపోతున్నారు ట్రెజరరీకి వెళ్లి చూసుకోగా పెండింగ్ ఎట్ గవర్నమెంట్ అని చూపిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బిల్లులు రావడం లేదు

రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధుల కొరతతోనే పెండింగ్‌లో ఉన్న బిల్లులు రావడం లేదు. మహిళా సంఘాల సభ్యులు పెంచిన మొక్కలకు చెక్కులు పంపిణీ చేశాం. కానీ బిల్లులు మంజూరు కావడం లేదు. ఈ విషయంపై సెక్రటరీకి కూడా లేఖలు రాశాం

-శ్రీను, మునిసిపల్ కమిషనర్, నందికొండ

కరాటేతో ఆత్మరక్షణ

● సినీ నటుడు సుమన్ ● మిర్యాలగూడలో విజేతలకు బెల్టుల ప్రదానం



క్రీడాకారులతో సినీనటుడు సుమన్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, డీసీసీ ప్రెసిడెంట్ శంకర్‌నాయక్ తదితరులు

మిర్యాలగూడ టౌన్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): కరాటేతో ఆత్మ రక్షణ కలుగుతుందని సినీ నటుడు సుమన్ అన్నారు. సుమన్ ఇండియా షోటోఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకున్న క్రీడాకారులకు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డీసీసీ ప్రెసిడెంట్ కేతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి బెల్టులు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత మార్షల్ ఆర్ట్స్‌తో శారీరక ధృడత్వంతో పాటు క్రమశిక్షణ అలవడుతుందన్నారు. ప్రధానంగా బాలికలు కరాటేలో శిక్షణ తీసుకోవాలని సూచించారు. బెల్టులు అందుకున్న వారిలో బాలికలు అధికంగా ఉండటం సంతోషంగా ఉందన్నారు. అకాడమీ వ్యవస్థాపకుడు బూడిద సైదులు, కరాటే మాస్టర్ బానావత్ రామకృష్ణనాయక్ వేలాది మందికి శిక్షణ అందించడంతో పాటు పేద విద్యార్థులకు ఉచితంగా నేర్పించడం గొప్ప విషయమన్నారు. రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో కరాటే తరగతులు నిర్వహించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే బీఎల్ఆర్ కోరారు.

డ్రగ్స్ వినియోగం ఆందోళన కలిగిస్తోంది

డ్రగ్స్ వినియోగం ఆందోళన కలిగిస్తోందని సినీ నటుడు సుమన్ అన్నారు. రెడ్డీకాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదక ద్రవ్యాల వినియోగం వ్యక్తిగత, కుటుంబ జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తుందని, విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. సమావేశంలో అకాడమీ వ్యవస్థాపకుడు బూడిద సైదులు, కరాటే మాస్టర్ బానావత్ రామకృష్ణనాయక్, స్థానిక నాయకులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, దేశిడి శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతి



బియ్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

హాలియా, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఒప్పం దంలో భాగంగా ఫిలిప్పీన్స్ దేశా నికి హాలియాలోని వజ్రతేజ రైస్ క్లస్టర్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి బియ్యం ఎగుమతి చేస్తున్నట్లు అద నపు కలెక్టర్ జె.శ్రీనివాస్ తెలిపారు. ఫిలిప్పీన్స్‌కు ఎగుమతి చేయనున్న బియ్యాన్ని శుక్రవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 శాతం బ్రోకెన్‌తో బియ్యాన్ని ఆధునిక టెక్నాలజీ కలిగిన మిల్లు నుంచి ఎగుమతి చేసున్నామని 2023-24లో యాసంగి కింద మిల్లర్లకు 80,769 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అందజేశామన్నారు. అందులో భాగంగా 1,906 ఏసీకేల సీఎంఆర్ బియ్యాన్ని డెలివరీ చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 1,594 ఏసీకేల బియ్యాన్ని డెలివరీ చేసినట్లు చెప్పారు. ఇంకా 312 ఏసీకేల బియ్యాన్ని జిల్లాలోని మిల్లర్లు ఇంకా డెలివరీ చేయాల్సి ఉందన్నారు. మార్చి 17 లోపు ఆ బియ్యాన్ని డెలివరీ చేయాలని లేకుంటే మిల్లర్లపై చర్యలు తప్ప వన్నారు. అలాగే 2024-25 వానాకాలం బియ్యం డెలివరీ కూడా వేగవంతం చేయాలని సూచించారు. వారి వెంట డీసీఎస్‌వో వెంకటేశ్వర్లు, డీఎం హరీష్, రైస్ మిల్లర్స్ జిల్లా గౌరవ అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి, డిప్యూటీ తహసీల్దార్ ముక్తార్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

చింతపల్లి, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని నెల్వలపల్లిలో మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా శుక్రవారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఆలయంలో శివుడికి భక్తులచే పంచామృతాభిషేకం భక్తి శ్రద్ధలతో చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్, మాజీ సర్పంచి గున్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు సైన్స్ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



దేవరకొండ : ముదిగొండ జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్యాడ్‌లు పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు సత్యనారాయణ

దేవరకొండ, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు విద్యతోపాటు సైన్స్ విజ్ఞానాన్ని పెంపొందించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని లయన్స్‌క్లబ్ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు వస్కుల సత్యనారాయణ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని ముదిగొండ జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లు, పె న్నులు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్ర మంలో ఎంఈవో మాతృనాయక్, నల్లమల్ల నారాయణరెడ్డి, శ్యాంసన్, ఉపాధ్యాయులు నారాయణసింగ్, తవుర్యానాయక్, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలి

మిర్యాలగూడ టౌన్ : విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలని సామాజిక కార్యకర్త డాక్టర్ జాడి రాజు అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ప్రయోగాలకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. కార్యక్రమానికి హాజరైన విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో కొండల్‌రెడ్డి, యాదయ్య, ప్రతాప్, సలాకర్, నాయక్‌పాల్గొన్నారు.

● నాగార్జునసాగర్ : సాగర్ హిల్‌కాలనీ సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన సైన్స్ నమూనాలను సైన్స్ ఫెయిర్‌లో ప్రదర్శించారు. హెచ్ఎం సిస్టర్ లలిత కరస్పాండెంట్ సిస్టర్ మతీనా, సిస్టర్ క్లారా పాల్గొన్నారు.



సాగర్ హిల్‌కాలనీలో సెయింట్ జోసఫ్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్‌ను తిలకిస్తున్న హెచ్ఎం లలిత

● చింతపల్లి : మండలంలోని వీ.టీ.నగర్ జడ్పీహెచ్ఎస్‌లో సైన్స్ దినోత్సవం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల కళాత్మక వస్తువులను తయారు చేసి ప్రతిభ కనబరిచారు.

● హాలియా : కొత్త టెక్నాలజీని కనుగొనేందుకు సైన్స్ ప్రయోగశాలగా దోహదపడుతుందని హాలియా ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రామకృష్ణ అన్నారు. శుక్రవారం హాలియా మున్సిపాలిటీలోని లక్ష్య ఉన్నత పాఠశాలలో సైన్స్ డే సంబరాల్లో పాల్గొని విద్యార్థులు తయారు చేసిన వివిధ ప్రయోగాలను సందర్శించారు. అలాగే విద్యార్థులు బీపీ, షుగర్ టెస్ట్ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్లు నర్వనేని సతీష్, నాగెండ్ల విజయభాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అనుముల శ్రీనివాస్ పాల్గొన్నారు.

● పెద్దఅడిశర్లపల్లి : మండలకేంద్రంలోని సాయి కృష్ణవేణి పాఠశాలలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా శుక్రవారం నిర్వహించిన సైన్స్‌ఫెయిర్ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ పరిజ్ఞానంతో రూపొందించిన ప్రదర్శలు అబ్బురపరిచాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ వడ్లపల్లి చంద్రారెడ్డి పాఠశాల ఏవో లోకసాని రాంరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



సరస్వతి పూజ నిర్వహిస్తున్న ఎంఈవో, తదితరులు

హాలియా, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అదిరోహించాలని అనుముల ఎంఈవో గుండా కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం హాలియాలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలోని పదోతరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు కుకుడాల రాములమ్మ జ్ఞాపకార్థం పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నిరుపేద కుటుంబ నుంచి వచ్చిన విద్యార్థులు వారి తల్లితండ్రుల కలలను నేరవేర్చాలని తెలిపారు. అంతకు ముందు సరస్వతి పూజను నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ అర్కపల్లి ఆంజనేయులు, వికారా బాద్ శ్రీ శ్లోక స్కూల్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ కుకుడాల ఆంజనేయులు, పాఠశాల హెచ్ఎం కుకుడాల హైమావతి, మజ్జిగ అశోక్‌రెడ్డి, చలమల వెంకట్‌రెడ్డి, యడవల్లి సుదారాణి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు బీసీ గురుకుల పాఠశాల వార్షికోత్సవం

నాగార్జునసాగర్,ఫిబ్రవరి28(ఆంధ్రజ్యోతి): స్థానిక మహాత్మా జ్యోతిబారావు పూలే బీసీ గురుకుల పాఠశాలలో నేడు 37వవార్షికోత్సవం నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహాత్మా జ్యోతిబారావు పూలే బీసీ గురుకుల సొసైటీ సెక్రటరీ సైదులు, జాయింట్ సెక్రటరీ తిరుపతి, నల్లగొండ ఆర్‌సీవో స్వప్న, పెద్దవూర హాజరుకానున్నట్లు పేర్కొన్నారు

ఏఎంసీ టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడిగా మధుబాబు



మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నల్లగొండ జిల్లా టీఎన్‌జీవోస్ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ జిల్లా అధ్యక్షుడిగా బాలశెట్టి మధుబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం జిల్లా యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యవర్గం ఎన్నికలో నాలుగోసారి ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం పట్ల మిర్యాలగూడ ఏఎంసీ ఉద్యోగస్థులు హర్షం వ్యక్తం చేశారు. రైతుల, ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారంలో తనదైన ముద్ర వేసుకొని నిత్యం అందుబాటులో ఉంటూ తనవతుగా సేవలందిస్తున్న మధుబాబు నియామకం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిలుక నరసింహారెడ్డి సమక్షంలో జిల్లా అధ్యక్షుడిగా నియమించడం జరిగిందన్నారు.

పోగట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

దేవరకొండ, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): దేవరకొండ ఆర్టీసీ బస్టాండ్‌లో ఓ మహిళ ప్రయాణికురాలు తన సెల్‌ఫోన్‌ను మర్చిపోయింది. విధులు నిర్వహిస్తున్న కంట్రోలర్ దశరథం శుక్రవారం ఉదయం గమనించి సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో ప్రయాణికురాలు లక్ష్మీ ఆర్టీసీ అధికారులను సంప్రదించగా దశరథం ప్రయాణికురాలికి అందజేసి నిజాయితీ చాటుకున్నారు. కంట్రోలర్ దశరథంను దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ తల్లాడ రమేష్‌బాబు, అసిస్టెంట్ మేనేజర్ సైదులుగౌడ్ అ భినందించారు.

చలివేంద్రం ప్రారంభం

నాగార్జునసాగర్,ఫిబ్రవరి28(ఆంధ్రజ్యోతి):వేసవి కాలం ప్రారంభం కావడంతో సాగర్ హిల్‌కాలనీలో కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రి వద్ద స్థానికుడు జబ్బార్ తన కుటుంబ సభ్యుల సాయంతో శుక్రవారం జమ్ జమ్ చలివేంద్రాన్ని ప్రారంభించాడు. పదేళ్లుగా ఆసుపత్రి వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.. చలివేం ద్రం ఏర్పాటు చేయడం వలన ఆసుపత్రికి వచ్చే రోగులకు వేసవిలో తాగు నీటికి సమస్య రాకుండా ఉంటుందన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న జబ్బార్